


నేరస్తుల రాజకీయ ముసుగును తొలగిస్తాం: సీఎం చంద్రబాబు


# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 187 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శుక్రవారం 22- 11 - 2024 పేజీలు : 8




‘డయల్ యువర్ సీఎం’, ‘మన్ కీ బాత్’ కలయికలో కొత్త కార్యక్రమంతో ప్రజలతో ముఖాముఖీ

ఆడియో, వీడియో రూపంలో కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు

సంక్రాంతికి కార్యక్రమం ప్రారంభించే అవకాశాలు

## (మన్ కీ బాత్) తరహాలో ఏపీ ప్రజల ముందుకు సీఎం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న ‘మన్‌కీ బాత్’ రేడియో కార్యక్రమం ప్రాచుర్యం పొందిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక సమస్యలు, విశిష్ట వ్యక్తులు, సందర్భాలపై ప్రధాని మోదీ మాట్లాడుతూ జనాల్లోకి తీసుకెళుతున్నారు. ‘మన్‌కీ బాత్’ తరహాలోనే సీఎం చంద్రబాబునాయుడు కూడా ప్రత్యేక కార్యక్రమం ద్వారా నేరుగా ఏపీ ప్రజలతో ముఖాముఖీ మాట్లాడబోతున్నారు. ఆడియో, వీడియో రూపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతానికి చర్చలు జరుగుతున్నట్టు సమాచారం.

ఈ మేరకు అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు బుధవారం కీలక ప్రకటన చేశారు. త్వరలోనే ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. కాగా సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం.

1995–2004 మధ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ‘డయల్ యువర్ సీఎం’ ప్రత్యేక కార్యక్రమాన్ని చంద్రబాబు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమం, మన్ కీ బాత్ కలయికలో ఒక నూతన కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ మేరకు ఆయన సిద్ధమవుతున్నారని తెలిసింది.

## అదానీ అరెస్ట్ కు వారెంట్

### జారీ చేసిన అమెరికా కోర్టు

భారీ కాంట్రాక్టులు దక్కించుకొని లాభపడేందుకుగానూ భారతీయ అధికారులకు దాదాపుగా రూ.2,236 కోట్ల భారీ ముడుపులు చెల్లించడానికి అంగీకరించారంటూ అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం, మోసపూరిత కుట్ర కింద నేరాభియోగాలు నమోదయిన విషయం తెలిసిందే. అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందంటూ వార్తలు వెలువడడం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఇవాళ (గురువారం) మార్కెట్ ప్రారంభ సెషన్‌లో అదానీ గ్రూపునకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు అమాంతం పతనమయ్యాయి. దాదాపు అన్ని కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్ స్థాయిలకు పడిపోయాయి. సుమారు 20 శాతం మేర షేర్లు క్షీణించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్‌తో పాటు అన్ని కంపెనీల షేర్లు ఈ జాబితాలో ఉన్నాయి.

అమెరికాలో గౌతమ్ అదానీపై లంచం, మోసపూరిత కుట్ర కేసు నమోదవడంతో తీవ్ర నష్టాలు

గురువారం మార్కెట్లు ఆరంభంలోనే లోయర్ సర్క్యూట్లను తాకిన 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు

రూ.14,24,432.35 కోట్ల నుంచి రూ.11,91,557.79 కోట్లకు దిగజారిన కంపెనీ ఉమ్మడి మార్కెట్ క్యాపిటలైజేషన్

2లో





## ఇజ్రాయెల్ ప్రధానికి ఐసీసీ అరెస్ట్ వారెంట్

మాజీ డిఫెన్స్ మినిస్టర్, హమాస్ నాయకుడికీ అరెస్ట్ వారెంట్

యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక చర్యల ఆరోపణలపై నోటీసులు

అసంబద్ధ అరెస్ట్ వారెంట్ అంటూ ఇజ్రాయెల్ ఆగ్రహం

2లో

ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూపై అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసీసీ) అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.




## లక్ష కోట్ల అవినీతి అన్న రేవంత్ రెడ్డి... అతనిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: కేఏ పాల్

మేఘా కృష్ణారెడ్డి ఇప్పుడు రేవంత్ రెడ్డికి బెస్ట్ ఫ్రెండ్ అయ్యాడని విమర్శ

దమ్ముంటే కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని సవాల్

అదానీ, అంబానీలను బిలియనీర్లుగా చేసింది కాంగ్రెస్సే అన్న పాల్

-మిగతా2లో




కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, సీబీఐ విచారణ జరిపించాలని గతంలో డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి... ముఖ్యమంత్రి అయ్యాక మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రశ్నించారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అయిందని... కానీ మేఘా కృష్ణారెడ్డి ఇప్పుడు సీఎంకు బెస్ట్ ఫ్రెండ్ అయ్యాడని ఆరోపించారు. కాంగ్రెస్ ఎప్పుడూ ద్వంద్వ విధానాలను పాటిస్తుందని విమర్శించారు.

కాళేశ్వరం అవినీతిపై కాగ్ నివేదిక తేటతెల్లం చేసిందని, ఈ ప్రభుత్వానికి దమ్ముంటే కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని సవాల్ చేశారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జగన్ శుభాకాంక్షలు

నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలిపిన జగన్

మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని ట్వీట్

2లో



## అడవి బిడ్డలకు రాజ మార్గం( రోడ్డు )కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృషి

కపిలేశ్వరం నుంచి జనాలగూడెం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం రూ. 4.40 కోట్లు మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



2లో

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21. పల్లె వెలుగు న్యూస్

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన, సారవంతమైన వ్యవసాయ భూములు, ఇల్లు త్యాగం చేసి సర్వం కోల్పోయి నల్లమల అరణ్యంలో కనీస వసతులకు దూరంగా జీవిస్తున్న అడవి బిడ్డలకు కనీసం రోడ్డు మార్గం ఏర్పాటు చేసి, రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు ప్రసరింప జేసీ చీకట్లో మగ్గుతున్న ఆ గ్రామాలకు బయటి ప్రపంచంతో అనుసంధానం చేసేందుకు, విద్యుత్ సరఫరా కోసం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి శ్రామిస్తున్నారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలో బయటి ప్రపంచానికి దూరంగా బ్రతుకుతున్న బలపాలతిప్ప, జానాలచెంచు గూడెం, సిద్దేశ్వరం, కపిలేశ్వరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా రూ 50 లక్షలు, తారు రోడ్డు నిర్మాణం కోసం రూ. 4.40 కోట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం



మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత

మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట

2లో

రాయలసీమను అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రిఫరూక్

కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీ, మండలి లో ఏకగ్రీవ తీర్మానం

అమరావతి బ్యూరో నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్

ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని, రాయలసీమ ప్రాంత ముఖ ద్వారం కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ను ఏర్పాటుకు శాసన సభ,శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి ప్రతిపాదన పంపుతుండడం చారిత్రా త్మకమని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం శాసనసభ సమావేశాలలో భాగంగా ప్రభుత్వం వివిధ తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఇందులో అత్యంత కీలకమైన, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ న్యాయ శాఖ మంత్రిగా ఎన్ ఎం డి ఫరూక్ శాసనసభ, శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టారు.

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, కేంద్రమంత్రులు

నేరుగా రాజ్ భవన్ చేరుకున్న ద్రౌపది ముర్ము

రేపు లోక్ మంథన్-2024లో పాల్గొననున్న ద్రౌపది ముర్ము

2లో




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. వివిధ అధికారిక కార్యక్రమాలలో హాజరయ్యేందుకు ఆమె నగరానికి వచ్చారు. హైదరాబాద్‌లో జరుగుతున్న కోటి దీపోత్సవానికి కూడా ఆమె హాజరుకానున్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై కేసు నమోదు

శంకర్ నాయక్ పై భూకబ్జా కేసు

హనుమకొండ సుబేదారి పీఎస్ లో కేసు నమోదు

500 గజాల స్థలాన్ని కబ్జా చేసినట్టు ఆరోపణలు




బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై పోలీసు కేసు నమోదయింది. భూకబ్జా వ్యవహారంలో హనుమ కొండ సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఆయనపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... నగరంలోని వినాయక నగర్ లోని దుర్గాదేవి కాలనీలో 500 గజాల స్థలాన్ని శంకర్ నాయక్ కబ్జా చేసేందుకు యత్నించినట్టు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

ఈ స్థలానికి చెందిన యజమానులకు చెందిన కంటెయినర్ తో పాటు గృహోపకరణ వస్తువులను కూడా దొంగిలించిన విషయంలో శంకర్ నాయక్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదయింది. బాధితులపై శంకర్ నాయక్ దాడికి పాల్పడ్డారని, వారి సెల్ ఫోన్లు కూడా లాక్కున్నారనే ఆరోపణలు ఉన్నాయి. శంకర్ నాయక్ పై వరుసగా ఫిర్యాదులు అందుతుండటంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని విచారణ చేపట్టారు.

## లక్ష కోట్ల అవినీతి అన్న రేవంత్ రెడ్డి... అతనిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: కేఏ పాల్

ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటేనే సత్వర న్యాయం జరుగుతుందని, కోర్టు విచారణలతో ఏళ్లు పడుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను తాను కోర్టు ద్వారా నిలువరించానన్నారు. అవినీతి, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తాను న్యాయ పోరాటం చేస్తున్నానన్నారు. ప్రజలు తన పోరాటానికి మద్దతు పలకాలన్నారు.

**అదానీ, అంబానీలను బిలియనీర్లుగా చేసింది కాంగ్రెస్సే**

అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ, రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీలను బిలియనీర్లుగా చేసిందే కాంగ్రెస్ పార్టీ అని కేఏ పాల్ విమర్శించారు. ఇప్పుడు అదే అదానీని అరెస్ట్ చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు నిదర్శనమన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జగన్ శుభాకాంక్షలు

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మత్స్యకారులకు వైసీపీ అధినేత జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... మత్స్యకారుల సంక్షేమం కోసం మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరచాలనే లక్ష్యంతో రూ. 3,767.48 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

వేట నిషేధ సమయంలో దాదాపు 1,23,519 మత్స్యకార కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశామని జగన్ తెలిపారు. సబ్సిడీపై డీజిల్ అందించామని వెల్లడించారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను మత్స్యకారుల కోసం చేపట్టామని తెలిపారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని గంగపుత్రులందరికీ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు.

## ఇజ్రాయెల్ ప్రధానికి ఐసీసీ అరెస్ట్ వారెంట్

నెతన్యాహూతో పాటు ఇజ్రాయెల్ మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌పై, అలాగే హమాస్ నాయకుడు ఇబ్రహీం అల్ మస్రీకి ఈ వారెంట్ జారీ చేసింది.

గాజాలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా చర్యల కొనసాగింపు ఆరోపణలపై అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. ప్రధానికి అరెస్ట్ వారెంట్ జారీ చేయడంపై ఇజ్రాయెల్ స్పందించింది. విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ స్పందిస్తూ... అసంబద్ధ అరెస్ట్ వారెంట్లను ఇవ్వడం ద్వారా అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం చట్టబద్ధతను కోల్పోతోందని విమర్శించారు.

## అదాని అరెస్ట్‌కు వారెంట్

తీవ్ర అమ్మకాల ఒత్తిడితో అదానీ గ్రూప్‌నకు చెందిన 10-లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు నిమిషాల వ్యవధిలోనే ఏకంగా రూ. 2.60 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ వాల్యుయేషన్ మంగళవారం రూ.14,24,432.35 కోట్లుగా ఉండగా గురువారం రూ.11,91,557.79 కోట్లకు దిగజారింది. దీనిని బట్టి గురువారం ఆరంభ సెషన్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.2.60 లక్షల కోట్ల మేర నష్టపోయారు.

అదానీ గ్రూప్‌కు చెందిన తొలి కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అత్యధికంగా వాల్యుయేషన్‌ను కోల్పోయింది. ఈ కంపెనీ షేర్లు 20 శాతం దిగజారాయి. దీంతో మంగళవారం రూ. 2,820.2 వద్ద షేర్ విలువ గురువారం గురువారం రూ. 2256.2 స్థాయికి పతనమైంది. దీంతో ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఇవాళ ఒక్క రోజే రూ.61,096.85 కోట్లు తగ్గి రూ.2,60,406.26కి పడిపోయింది.

అదానీ పోర్ట్స్ షేర్లు 20 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు 19 శాతానికి పైగా, అదానీ పవర్ లిమిటెడ్ షేర్లు 18 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు 20 శాతం, అదానీ విల్మార్ లిమిటెడ్ షేర్లు 10 శాతం.. ఇలా భారీ నష్టాలను చవిచూశాయి. అంతేకాదు... అదానీ గ్రూపు పెట్టుబడులు పెట్టిన ఇతర కంపెనీల షేర్లు కూడా భారీ నష్టపోయాయి. అంతేకాదు అదానీ గ్రూపునకు భారీగా రుణాలు ఇచ్చిన ఎస్‌బీఐ షేర్లు కూడా గురువారం పతనమయ్యాయి.

## అడవి బిడ్డలకు రాజ మార్గం( రోడ్డు )కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృషి



కపిలేశ్వరం గ్రామం నుంచి సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలగూడెం వరకు 7.10 కిలోమీటర్లు దూరం వరకు 7.30 మీటర్ల వెడల్పుతో మెటల్ రోడ్డు, వాటిపై 3.75 మీటర్ల వెడల్పుతో బి టీ (తారు ) రోడ్డు నిర్మాణం కోసం, రోడ్డు ప్రక్కన విద్యుత్ స్థంబాలు, విద్యుత్ దీపాలు వేసేందుకు ఎంపీ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రధానమంత్రి జనజాతీ ఆదివాసిన్యాయ్ మహా అభియాన్ పథకం ద్వారా, ట్రైబల్ గ్రూప్ ఆధ్వర్యంలో తారు రోడ్డుకు 4.40 కోట్ల రూపాయలు, విద్యుత్ సరఫరాకు 50 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఈ రోజు సాయంత్రం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క తదితరులు ఘనస్వాగతం పలికారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కూడా ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

బేగంపేట విమానాశ్రయం నుంచి ఆమె నేరుగా రాజ్ భవన్ చేరుకున్నారు. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకొని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవానికి వెళ్లనున్నారు. రేపు శిల్పకళా వేదికలో జరుగుతోన్న లోక్ మంథన్-2024 కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆమె ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో నగరంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఈ నెల 29న తెలంగాణ వ్యాప్తంగా దీక్షా దివస్: కేటీఆర్




ఈ నెల 29న తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తాను కరీంనగర్‌లో జరిగే దీక్షా దివస్‌లో పాల్గొంటానని వెల్లడించారు.

తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు.

ఈ దీక్షా యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటించేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం

ఈ సందర్భంగా న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు

రాయలసీమను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టుబడి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల వ్యవధిలోనే హైకోర్టు బెంచ్ ని కర్నూల్ లో ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ లో ఆమోదముద్ర వేసిన వెంటనే శాసనసభ,శాసనమండలిలో కూడా తీర్మానంను ప్రవేశపెట్టి ఆమోదించడం రాయలసీమ ప్రజలందరిలో సంతోషం వెల్లివిరుస్తున్నదని అన్నారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు పై ఏకగ్రీవ తీర్మానాన్ని గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి పంపి అతి త్వరలోనే బెంచ్ ఏర్పాటయ్యేలాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు మంత్రి అన్నారు.

రాయలసీమలోని ఉమ్మడి కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు కర్నూల్ లో ఏర్పాటు చేయనున్న హైకోర్టు శాశ్వత బెంచికి కేటాయించబడతాయని తద్వారా ఇప్పటివరకు న్యాయ సేవల్లో ఉన్న కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.

ఏపీ రాష్ట్ర మొత్తం జనాభా దాదాపు 5 కోట్లు ఉండగా, అందులో రాయలసీమలో 1.60 కోట్ల మంది ఉన్నారని పేర్కొన్నారు.రాష్ట్ర విస్తీర్ణంలో 43% విస్తీర్ణం రాయలసీమ కలిగి ఉందని, రాష్ట్ర మొత్తం జనాభాలో 32 శాతం మంది రాయలసీమ జిల్లాల్లో జనాభా వున్నారని అన్నారు.దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటై కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లో కూడా న్యాయ పరిపాలన సౌలభ్యం కోసం హైకోర్టు శాశ్వత బెంచ్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత కీలకమైన ప్రజాభిష్టాన్ని నెరవేర్చేందుకు నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

**కేంద్రానికి హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానం**

===================

ఎన్నికలకు ముందు రాయలసీమ ప్రజానీకానికి చంద్రబాబు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో భాగంగా కర్నూలు లో హైకోర్టు శాశ్వత బెంచ్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోడమే కాకుండా వేగంగా బెంచ్ ఏర్పాటుకు సన్నాహాలను ప్రారంభించడం, శాసనసభ, శాసనమండలిలో తీర్మానించి కేంద్రానికి పంపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో పర్యటించినప్పుడు న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై తెలుపగా, అధికారంలోకి వచ్చిన వెంటనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ఆనాడు నారా లోకేష్ హామీ ఇచ్చారని ఫరూక్ గుర్తు చేశారు.

రాష్ట్ర విభజన అనంతరం విజయవాడలో హైకోర్టు ఏర్పాటైన విషయం అందరికీ తెలిసిందేనని అయితే రాయలసీమ జిల్లాల నుంచి నుంచి నేరుగా రాజధానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం సరిగ్గా లేని పరిస్థితులు కారణంగా ఇప్పటివరకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు తో న్యాయపరమైన సేవలు రాయలసీమ ప్రజల చెంతకు చేరనున్నాయని అన్నారు.హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై తీర్మానాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా రాయలసీమ వాసిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హోదాలో శాసనసభ, శాసనమండలి లో ప్రవేశపెట్టడం, అందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు

**మూడు రాజధానుల పేరుతో మభ్యపెట్టారు**

2014-2019 టిడిపి ప్రభుత్వం హయాంలో కర్నూల్ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ,2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు రాజధానులు,కర్నూల్ ను న్యాయ రాజధాని అంటూ ప్రగల్బాలు పలికి రాయలసీమ ప్రాంత ప్రజలను మభ్య పెట్టారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు.

ఐదేళ్ల లో గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని విమర్శించారు.

ఏపీలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించి అరాచక పాలన సాగించిన ఘనత గత ప్రభుత్వానిదేనని విమర్శించారు

టిడిపి ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను కక్ష సాధింపుతో ప్రజా వేదికను కూల్చడం నుంచి రివర్స్ టెండరింగ్ పేరుతో పనులన్నింటినీ నిలిపివేసి, వేధింపుల రాజకీయాలకు గత ప్రభుత్వం పాల్పడిందని ధ్వజమెత్తారు

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వం పై, విరక్తితో కూటమికి రాష్ట్ర ప్రజలంతా తిరుగులేని మెజార్టీ ఇచ్చి, జగన్ పార్టీకి కేవలం 11 సీట్లను ఇచ్చి రాష్ట్ర ప్రజానీకం తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి సాగనంపారని అన్నారు

కర్నూలును న్యాయ రాజధాని అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వానికి రాయలసీమ ప్రజలు కూడా తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి సాగనంపారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా, అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు.

ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తో కేవలం 150 రోజులలోనే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనకు చర్యలు, పాలనాపరమైన విధానంలో సమగ్ర మార్పులు చూసిన రాష్ట్ర ప్రజలంతా తాము తీసుకున్న నిర్ణయానికి సార్థకత లభించిందని సంతోషంగా ఉన్నారని అన్నారు.

ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని కర్నూలుకు పూర్వ వైభవం రానున్నదని,హైకోర్టు బెంచ్ ని ఏర్పాటు చేయడాన్ని సీమ ప్రాంత ప్రజలందరూ స్వాగతిస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

రాయలసీమ జిల్లాల న్యాయపరమైన కేసుల కోసం కర్నూల్ లో ఏర్పాటు అవుతున్న హైకోర్టు శాశ్వత బెంచ్ కారణంగా కష్టాలు తొలగనున్నాయని, కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపణ అయిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## విశ్వఐక్యతకు నాంది 'లోక్‌మంథన్'

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎన్నో శతాబ్దాలుగా అనేక మార్పులు చవిచూశాయి. వనవాసం, గ్రామీణ సమాజం, పట్టణ జీవితం, నగర నాగరికత అనేవి ఒకదానితో ఒకటి విడదీయరాని భాగాలుగా మన సంస్కృతికి బలమైన పునాదులుగా నిలిచాయి. అయితే కాలక్రమేణా వివిధ ప్రభావాల కారణంగా వనవాసుల కంటే గ్రామవాసులు, వీరికంటే పట్టణ ప్రజలు, వీరందరినీ మించి నగరవాసులు గొప్పవారన్న భావన పెరిగిపోయింది. వాణిజ్య దృష్టికోణంలో స్థూలంగా చూసినప్పుడు వీరందరూ ఒకరిని మించినవారు మరొకరు అన్నట్టుగా భేదదృష్టిని కల్పించి, విభజించి, విద్వేషాలు రగిలించిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, వీరంతా ఒకరితో ఒకరు పెనవేసుకుని జీవించాలనీ, జీవిస్తున్నారనే విషయం సూక్ష్మంగా చూస్తే తప్ప అర్థం కాదు. ఇది భారతదేశంతో పాటుగా యావత్ ప్రపంచానికి అన్వయించే విషయం.

నేటి సమాజంలో ఈ విషయం ఎందరికి తెలుసన్నదే అసలు ప్రశ్న. వన జీవనం, గ్రామ సమాజం, పట్టణ జీవితం, నగర నాగరికత అనేవి కచ్చితంగా వేర్వేరు వ్యవస్థలనీ, ఒక దానిని మించినది మరొకటి అనేది వీరి దృష్టి కోణం. ఇలాంటి భావనలు తొలగించి%-% మన సంస్కృతీ సంప్రదాయాలను తిరిగి పునరుద్ధరించేందుకు, సమాజంలో ఏకీకృత భావనను తీసుకొచ్చేందుకు, విశ్వ ఐక్యత ప్రాశస్త్యాన్ని ప్రతిపాదించేందుకు భాగ్యనగర్ వేదికగా ఈ రోజు నుంచీ 'లోక్‌మంథన్ %-% 2024' పేరుతో ఒక అద్భుత అంతర్జాతీయ సదస్సు జరగనుంది. ఈ మహోత్సవం నవంబరు 24 వరకు భాగ్యనగరం లోని శిల్పకళావేదికలో నాలుగు రోజుల పాటు జరగనుంది.

భారతదేశంలో నగరీకరణ జరిగినప్పటికీ, మనది గ్రామీణ కేంద్రిత సంస్కృతి. ఈ వ్యవస్థలో ఉన్నత విద్యాభ్యాసం, బోధన, అధ్యయనం అధికంగా అటవీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఋషుల ఆశ్రమాల్లోనే జరిగేవి. నగరాల్లో గొప్ప నాగరికతను ఆస్వాదిస్తున్న అత్యున్నత వర్గాలవారు, వారి సంతానం, చివరికి మహారాజులు, వారి వారసులు సైతం జ్ఞానాన్ని పొందేందుకు, యుద్ధవిద్యలు నేర్చుకునేందుకు, ఆర్థిక సామాజిక జ్ఞాన సముపార్జనకు ఈ ఆశ్రమాలకే వెళ్లేవారు. భారతీయ పురాణాలను, చరిత్రను పరిశీలిస్తే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు సహా గొప్ప గొప్ప చక్రవర్తులు సైతం వనాలు, గ్రామాల్లోని గురుకులాలలో వేదాధ్యయనం, ఇతర విద్యలు నేర్చుకున్నవారే. ఈ మహారాజులు తమ రాజ్యపాలన అనంతరం సమస్తం త్యజించి వారసులకు రాజ్యం అప్పగించి జీవిత చరమాంకాన్ని వానప్రస్థంగా ఆ ఋషుల ఆశ్రమాల్లోనే గడిపేవారు. ఈ విధంగా వనాల నుంచి నగరవాసం, ఇక్కడి నుంచి తిరిగి వనవాసం వరకూ జీవన ప్రస్థానం పెనవేసుకుని నడిచిన పరిస్థితులు మన చరిత్రలో కీలకమైన ఘట్టాలుగా నిలిచిపోయాయి. ఆనాటి ఆచార సంప్రదాయాల విలువలను పునఃప్రతిష్ఠించి లోక ఐక్యతను చాటేందుకు 'లోక్‌మంథన్ %-% భాగ్యనగర్' ఒక మేలి మలుపుగా నిలుస్తుందని విశ్వసిస్తున్నాను.ఒక విశిష్టమైన ప్రజాస్వామ్య కేంద్రిత విజ్ఞానవ్యవస్థ భారతదేశమంతటా ఒకప్పుడు ఆచరణలో ఉండేది. అయితే ఇస్లామిక్ దండయాత్రలు, ఆ తర్వాతి కాలంలో క్రైస్తవ దురాక్రమణల వల్ల గ్రామీణ ప్రజల కంటే పట్టణవాసులను, వీరిని మించి నగరవాసులను గొప్పవారిగా భావించే ఒక వివక్ష క్రమంగా పెరిగిపోయింది. పట్టణాలు%-%నగరేతర ప్రాంతాలలో నివసించే వారిని చులకనగా చూడడం. పల్లె విజ్ఞానాన్ని నిర్లక్ష్యం చేసి, పట్టణ%-%నగర ప్రాంతాల్లోని జ్ఞానం కంటే తక్కువ అనే భావనతో వ్యవహరించడం ప్రారంభమైంది. పాశ్చాత్య దేశాలలో ఉన్న శాస్త్రీయం, జానపదం అనే వర్గీకరణను భారతీయ సమాజంపై బలవంతంగా రుద్ది, గ్రామీణ ప్రాంతాల ప్రజలను మరీ ముఖ్యంగా వనవాసులను ఏమీ తెలియని జానపదులుగా భావించటం మొదలైంది.శాస్త్రీయం కానివన్నీ అనాగరికమైనవనీ, తక్కువ స్థాయికి చెందినవనే భిన్నమైన నిర్వచనాన్ని మన సమాజంలో చొప్పించారు. ఫలితంగా సామాజిక సామరస్యత, ఆరోగ్యం, సాంకేతికత, ఆహారపు అభిరుచులు, ప్రకృతి ప్రాధాన్యత మొదలైన ఎన్నో అంశాల్లో భారతదేశంలో నిక్షిప్తమై ఉన్న అపార అనుభవాన్ని, జ్ఞానాన్ని గణనీయంగా నష్టపోయాం. ఫలితంగా ప్రకృతి దోపిడీ, సామాజిక సమతుల్యతకు తీవ్రమైన నష్టం జరిగింది. ఈ కృత్రిమ విభజనను నిర్మూలించి, పట్టణాలు %-% నగర ప్రాంతాల్లోనే కాక ఇతర ప్రాంతాల్లో జీవించే ప్రజల విజ్ఞానం, వివేకం, సాంస్కృతిక నైతికతను సమకాలీకరించి, పట్టణాలు%-%నగరవాసులతో అనుసంధానించాల్సిన తక్షణావసరం ఉంది.




# చట్టసభల్లో మీ నడతను చరిత్ర గమనిస్తోంది!

న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల్లో నేరుగా ప్రజాభీష్టాన్ని ప్రతిబింబించే ఏకైక వ్యవస్థగా భారత రాజ్యాంగంలో శాసన వ్యవస్థకు విశిష్ట స్థానం ఉంది. 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించే ముందు రాజ్యాంగ సభలో అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగపు మూల స్వరూపం గురించి మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు ప్రజాభీష్టం మేరకు నడచుకోవాల్సి ఉంటుందని, ఈ ప్రజాభీష్టం నిరంతరం చట్టసభల్లో ప్రజాప్రతినిధుల ద్వారాను, అడపాదడపా నేరుగా సార్వత్రిక ఎన్నికల ద్వారాను వ్యక్తమవుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్రాల మంత్రివర్గాలు ప్రజలు నేరుగా ఎన్నుకునే లోక్‌సభకు, ఆయా రాష్ట్రాల శాసనసభలకు జవాబుదారీగా ఉండాలని రాజ్యాంగపు అధికరణాలు 75(3), 164(2) నిర్దేశిస్తున్నాయి. సభలో మెజారిటీ ఉంది కదా అని ప్రభుత్వాలు ఇష్టానుసారం వ్యవహరించడానికి లేదని, చట్టసభకు జవాబు చెప్పుకోవలసి ఉంటుందని ఈ అధికరణాలు చెబుతున్నాయి. చట్టసభల్లో ప్రతి సభ్యుడికీ, ముఖ్యంగా ప్రతిపక్షానికి బలాన్నిచ్చే అధికరణాలివి. తదనుగుణంగా చట్టసభల నియమావళిలో సభ్యులకు, ప్రతిపక్షానికి ప్రభుత్వాన్ని నిలదీసే అధికారాన్నిచ్చే సాధనాలెన్నో పొందుపరచారు.

ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సమావేశాలు జరుగుతున్న ఈ తరుణంలో స్వయానా ముఖ్యమంత్రి ఈ జవాబుదారీతనం గురించి మాట్లాడటం విశేషం. 16వ శాసనసభకు నూతనంగా ఎన్నికైన సభ్యులను ఉద్దేశించి నవంబరు 12న జరిగిన ఒక అవగాహన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ%-% ప్రతిపక్షం సభలో లేనంత మాత్రాన ప్రభుత్వం ఎవరికీ జవాబివ్వనక్కరలేదని భావించడం సరికాదని, ప్రతి సభ్యుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం పనితీరులో లోపాలుంటే ఎత్తి చూపడానికి సభను, సభ విధివిధానాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్బోధించారు. అప్పుడే ప్రజలకు మెరుగైన పాలన అందించగలమని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్న సభా నాయకుడు 'నా ప్రభుత్వాన్ని నిలదీయండి' అని సభ్యులందరికీ పిలుపునివ్వడం అరుదే కాదు, అసాధారణం కూడా. దశాబ్దాలుగా శాసనసభ్యుడిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసి సుపరిపాలనకు జవాబుదారీతనం ఎంత ముఖ్యమో అనుభవపూర్వకంగా ఆకళింపు చేసుకున్న ఒక రాజనీతిజ్ఞుడు చెప్పిన హిత వచనాలవి. ప్రజాస్వామ్యం ఆరోగ్యంగా, పటిష్ఠంగా ఉంటేనే ప్రజాహితం సురక్షితమన్న నమ్మకం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మాటల్లో నిబిడీకృతమై ఉంది. ప్రశ్నించడం, చర్చించడం ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలని విశ్వసిస్తే తప్ప ఇలాంటి సందేశాలు వెలువడవు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ అమాత్యులు అప్రమత్తంగా ఉండాలని, సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు సర్వదా సిద్ధంగా ఉండాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సభా ముఖంగా సూచించడం సభలో సత్సంప్రదాయాలు కొనసాగాలన్న అనుభవజ్ఞుల తపనకు అద్దం పడుతోంది.

'సంపద సృష్టి', 'సంపద వ్యాప్తి' గురించి తరచూ ప్రస్తావించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నవంబరు 12న అవగాహన కార్యక్రమంలో విభిన్న సందర్భంలో ఈ పద ప్రయోగం చేసి ఒక కొత్త కోణం జోడించారు. శాసనసభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ఆయన నేటి తరం శాసనసభ్యులు రాబోయే రోజుల్లో సమాజానికి ఆస్తిగా, సంపదగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. తన అర్ధ శతాబ్ది రాజకీయ అనుభవాన్ని రంగరించి, ఆదర్శ శాసనసభ్యుడు ఎలా నడచుకోవాలో చంద్రబాబు నాయుడు కొత్త సభ్యులకు పాఠంలా చెప్పారు. ఉత్తమ సంప్రదాయాలు నెలకొల్పాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం పొందగలుగుతారని ఆనాడు ముఖ్యమంత్రి సోదాహరణంగా చేసిన ఉద్బోధ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కోరుకునే శాసనకర్తలందరికీ కరదీపిక. ముఖ్యమంత్రి సందేశం నైజీరియాకు చెందిన విశ్వవిఖ్యాత సాహితీవేత్త చిన్వా అచేబీ ప్రజాస్వామ్యం గురించి వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని పోలి ఉంది. 'ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే విద్యావంతుల భాగస్వామ్యంబీ చైతన్యం, నైతికత మూర్తీభవించిన నాయకత్వం అవసరం' అన్నారు



## పార్కులను పరిశుభ్రంగా ఉంచండి.

### నీటి సాంద్రత పరీక్షలు తప్పక నిర్వహించండి.
### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తున్న పార్కుల్లో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని వినాయక సాగర్ లో పారిశుధ్య పనులను, త్రాగునీటి సాంద్రత పరీక్షలను గురువారం ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీ తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో నీటి పై పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని, అలాగే వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులను నియమించి ప్రత్యేకంగా నిత్య పర్యవేక్షణ చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాకర్స్ తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆటోనగర్, తదితర ప్రాంతాల్లో నీటి సాంద్రత పరీక్షలను తనిఖీ చేశారు. నగరంలో ఎక్కడ కలుషిత నీరు అనే మాట రాకూడదని, ప్రతి రోజూ తప్పకుండా నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఏ.ఈ.కామ్. ప్రతినిధులు బాలాజి, అనిల్, తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రారంభమైన కనోయింగ్ కయాకింగ్ రాష్ట్రస్థాయి పోటీలు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21.పల్లె వెలుగు న్యూస్.** నంద్యాల జిల్లా కనోయింగ్,కయకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చిన్న చెరువు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కణోయింగ్,కయాకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల నుంచి సుమారు 130 మంది క్రీడాకారులు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణ రెడ్డి మరియు ఎన్ఎండి ఫిరోజ్, చాలామంది అధినేతలు రావడం జరిగింది. రాష్ట్రస్థాయి కనోయింగ్ కయాకింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన "నంద్యాల జిల్లా ఎక్స్ ఆర్మీ అమీర్ హుస్సేన్ కుమారుడైన "ఎస్ ఎం డి.సబీర్" గోల్డ్ మెడల్ మరియు బ్రౌన్ మెడలు డ్రాగన్ బోటులో సాధించడం జరిగింది." ఈ విజేత నంద్యాల జిల్లా నారాయణ స్కూలు లో 9వ తరగతి చదువుతున్నాడు. అదేవిధంగా ""షేక్ అప్సర బాష కుమార్తె" అఫ్సీన్" డ్రాగన్ బోటులో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది." అక్కడికి వచ్చినటువంటి అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ విజేతలుగా గెలిచినటువంటి పిల్లలను మరియు వారి తల్లిదండ్రులను గౌరవంగా సత్కరించారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల వారు వేటి యందు ప్రవీణులైన ఉన్నారో పిల్లలను ప్రోత్సహించాలని చెప్పారు. కనోవింగ్ కయాకింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అపర్ణ ఈ ప్రోగ్రాములకు నిర్వహించడం జరిగింది .





### ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను

# మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి







**48 మంది మత్స్యకార సొసైటీ సభ్యులకు కిసాన్ క్రెడిట్ లోన్ల ద్వారా రూ.12.85 లక్షల మెగా చెక్కు అందజేసిన జాయింట్ కలెక్టర్**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్**..రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.

గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల, మత్స్యకార సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా మత్స్యకారులకు కెనరా బ్యాంకు వారి సహకారంతో కిసాన్ క్రెడిట్ లోన్ల రూపంలో 48 మంది మత్స్యకార కో-ఆపరేటివ్ సభ్యులకు రూ.12.85 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ఈ రుణాల ద్వారా మత్స్యకారులు ఎవ్వరీ మీద ఆధారపడకుండా వారి జీవనఉపాధికి ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా మిగితా బ్యాంకులు కూడా మత్స్యకార సంఘాలకు రుణాలు అందజేసేందుకు ముందుకు రావాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం మంచి మార్కెటింగ్ సేవలు కూడా అందజేయడం ద్వారా మంచి లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు కూడా కో-ఆపరేటివ్ సంఘాలుగా ఏర్పడి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను వచ్చే అవకాశం ఉంటుందని అందుకు జిల్లా కలెక్టర్ గారు కూడా బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా నాబార్డు వారు కూడా రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగిందని అందుకు అవసరం ఉన్న వారికి రుణాలు అందజేసేలా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ గారు మత్స్య శాఖ అధికారిని ఆదేశించడం జరిగిందన్నారు. చేపల మార్కెటింగ్ డిమాండ్ ఎక్కడ ఉందో తెలుసుకొని అక్కడా మార్కెటింగ్ చేయాలన్నారు. కర్నూలు నగరానికి హైదరబాద్, బెంగళారు నగరాలు చాలా దగ్గరగా ఉన్నాయని, హైదరబాద్ నగరంలో ఎటువంటి నీటి వనరులు లేవు కాబట్టి మన జిల్లాలో ఉన్న మత్స్యకారులు ఎగుమతి మీద దృష్టి పెట్టి మరింత అభివృద్ధి పొందే అవకాశం ఉంటుందని అందుకు మత్స్య సంఘాల కూడా కృషి చేయాలన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు అభినందనలు తెలిపారు.

అనంతరం 48 మంది మత్స్యకార కో-ఆపరేటివ్ సభ్యులకు కెనరా బ్యాంకు ద్వారా కిసాన్ క్రెడిట్ లోన్ల ద్వారా రూ.12.85 లక్షల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ మత్స్యకార కో-ఆపరేటివ్ సభ్యులకు అందజేశారు.

అనంతరం మత్స్యకార సొసైటీ సభ్యులు, రైతులు జాయింట్ కలెక్టర్ ను శాలువ, పుష్పగుచ్ఛం అందజేశారు.

జిల్లాలో ఉత్తమ మహిళా కో-ఆపరేటివ్ సభ్యులుగా రాణిస్తున్న బెస్త సునీతమ్మ, ఉత్తమ మార్కెటింగ్ చేస్తున్న కౌసల్యను జాయింట్ కలెక్టర్, మత్స్య శాఖ అధికారి చేతుల మీదుగా మోమెంటో, శాలువతో సత్కరించారు.

అదే విధంగా విజయవాడ తుమ్మల కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర స్థాయిలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లాలో త్రీ వీలర్ మీద చేప ఉత్పత్తులను విక్రయించే భారతి అనే మహిళ ఎంపిక కావడం జరిగిందని వారిని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సత్కరించడం జరుగుతుందన్నారు.

అంతకుముందు ప్రభుత్వ శారద సంగీత కళాశాల ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన నృత్యాలు మరియు మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లి చేపలు పట్టే దృశ్యాన్ని బాలచంద్రుడు అనే నృత్యకారుడు నృత్య రూపంలో కళ్లకు కట్టినట్టు చూపించారు.అనంతరం ఉత్తమ మత్స్యకార సొసైటీ సభ్యులను, ఆక్వా రైతులను శాలువతో జిల్లా మత్స్య శాఖ అధికారి సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్యామల, కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్, డిసిఓ రామాంజనేయులు, సహాయ సంచాలకులు సంధ్యారాణి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ శేఖర్, మత్స్య సొసైటీ సభ్యులు, మహిళ మార్కెటింగ్ మత్స్యకార సభ్యులు, ఆక్వా రైతులు, రైతులు, ఎఫ్పిఓలు, మత్స్యకార సిబ్బంది పాల్గొన్నారు.

## కిశోర బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి







**-బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు**

**-బాలికల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21. పల్లె వెలుగు న్యూస్.** ):కిశోరి వికాస కార్యక్రమం కింద బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి ఉన్నత స్థాయి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని కోపరేటివ్ ఫంక్షన్ హాల్ లో కిషోరి వికాస కార్యక్రమం కింద క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి ఇచ్చే జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ పీడి లీలావతి, డిఎల్డిఓ శివ నాగిరెడ్డి, డివిఈఓ సునీత, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, వైద్య సిబ్బంది తదితరులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కిషోరి బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే గురుతర బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమం, వైద్య సిబ్బంది, పంచాయతీ, సచివాలయ వ్యవస్థ తదితర పెద్ద యంత్రాంగం ఉండి బాల్య వివాహాలు నిరోధించడంలో వెనకబడి ఉన్నామన్నారు. బాల్య వివాహాల నియంత్రణలో రాష్ట్రంలో నంద్యాల జిల్లాను రెడ్ మార్క్ చూపించడం బాధాకరమన్నారు. గత నాలుగు నెలల్లో ఒక్క బాల్య వివాహం జరుగుతున్నట్లు క్షేత్రస్థాయి సిబ్బంది నుండి ఎలాంటి సమాచారం లేదని... కలెక్టర్ దృష్టికి వచ్చిన సమాచారంతోనే సిబ్బందిని అప్రమత్తం చేసి బాల వివాహాలను నిరోధించగలిగామంటే సిబ్బంది పనితీరు అర్థమవుతోందన్నారు. పనితీరు మెరుగుపరుచుకుని చిత్తశుద్ధితో విధులు నిర్వహించే పరిస్థితికి రావాలన్నారు. బాల్య వివాహాలు చేయొద్దని ఎంత కౌన్సిలింగ్ ఇచ్చినా వినే పరిస్థితిలో లేని తల్లిదండ్రులు, అత్తమామలపై కేసులు నమోదు చేయడంతో పాటు లక్ష రూపాయల అపరాధ రుసుము విధించే విషయాన్ని ఇదే వేదిక నుంచి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కలెక్టర్ ఆవేదనతో స్పష్టం చేశారు.జిల్లాలో సెక్స్ రేషియో కూడా తక్కువగా ఉందని ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్ చేయించే పరిస్థితికి వచ్చారని ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి అవగాహన తల్లిదండ్రులలో కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయ లోపం వల్లే మాతృ, శిశు మరణాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీ, బాలింతల విషయంలో అప్రమత్తంగా ఉండి నిత్యం పర్యవేక్షిస్తుండాలని కలెక్టర్ తెలిపారు. యుక్త వయసులో ఉండే అమ్మాయిలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించే విధంగా బాధ్యతగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కలెక్టర్ సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా సామర్థ్యం ఉండదని తత్ఫలితంగా కుటుంబ కలహాలు, గొడవలకు దారితీసి చిన్నాభిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కుబడి రీతిలో విధులు నిర్వహిస్తున్నామన్న రీతిలో కాకుండా అకుంఠిత దీక్షతో విధులు నిర్వహించాలన్నారు. మార్పు అనేది వెంటనే రాదని... నిరంతరాయంగా సమిష్ఠ కృషి చేస్తూ ఉంటే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. హైస్కూలు పిల్లలు సైతం చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం వుందని కలెక్టర్ తెలిపారు. ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ చే మండల స్థాయి ట్రైనర్లు, క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణ శిక్షణ ఇచ్చి గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఉద్బోధించారు. అనంతరం కిషోర బాలల పరిరక్షణపై ముద్రించిన పుస్తకాన్ని, గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.

## నవంబరు 25న సామూహిక కేదారగౌరీ వ్రతములు

**శ్రీశైలం నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్.**

కార్తీకమాసోత్సవాల సందర్భంగా నవంబరు 25వ తేదీ చివరి కార్తికసోమవారం రోజున దేవస్థానం ఉచిత సామూహిక కేదారేశ్వర వ్రతాలను నిర్వహిస్తోంది.

ఆలయ ప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపములో రెండు విడతలుగా అనగా మొదటి విడతగా గం.6.30లకు, రెండవ విడతగా గం. 9.00లకు ఈ కేదారగౌరీవ్రతములు నిర్వహింపబడుతాయి.

ఈ వ్రతములో మొత్తం 1000 మంది మహిళలకు అవకాశం కల్పించబడింది. ఇందులో 500 మంది చెంచు గిరిజనులు మరియు 500 మంది ఇతర భక్తులకు అవకాశం కల్పించబడింది. కాగా ఈ సామూహిక వ్రతంలో పాల్గొనదలచిన భక్తులు తేది 24.11.2024 సాయంత్రం గం.5.00లలోగా దేవస్థాన కార్యాలయంలోని ప్రజాసంబంధాల విభాగం నందు వారి పేర్లను నమోదు చేయించుకొనవలెను.

ఈ వ్రతానికి కావలసిన పూజాద్రవ్యాలనన్నింటినీ దేవస్థానమే సమకూరుస్తుంది.

అదేవిధంగా వ్రతాన్ని జరిపించుకునే భక్తులకు పూలు, గాజులు, రవికవస్త్రం, కంకణాలు (నోముదారాలు) ప్రసాదం అందజేయబడుతాయి.

వ్రతానంతరం వ్రతకర్తలకు శ్రీస్వామిఅమ్మవార్లదర్శనం కల్పించబడుతుంది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భోజన సదుపాయం కూడా కల్పించబడుతుంది.

భక్తులలో మన సనాతన ధర్మంపై అవగాహన కల్పించి, వారిలో ధార్మిక చింతనను పెంపొం దించేందుకు ఈ వ్రతాలు నిర్వహించడుతున్నాయి.

లమన వైదిక సంప్రదాయంలో పార్వతీపరమేశ్వరులను విశేషంగా అర్చించే అరుదైన వ్రతమే కేదారగౌరీవ్రతం. పరమేశుని అర్ధాంగి అయిన పార్వతీదేవి తన పతిశరీరంలోని అర్ధభాగాన్ని పొందేందుకు మొట్ట మొదటగా ఈ వ్రతాన్ని ఆచరించినట్లుగా చెప్పబడింది.



కాగా ఈ వ్రతాన్ని ఆచరించడం వలన అభీష్టాలు సిద్ధిస్తాయని, ఆయురారోగ్యాలు, ధనదాన్యాభివృద్ధి కలుగుతుందని, సకలశుభాలు చేకూరుతాయని, ముఖ్యంగా వివాహం కానివారికి వివాహమవుతుందని, వివాహమైన దంపతులు అన్యోన్యంగా ఉంటారని, మనస్పర్థలతో విడిపోయిన దంపతులు తిరిగి కలుసుకోగలుగుతారని, సంతాన సౌఖ్యం చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు.

### మత్స్యకారులు సంక్షేమ పతకాలు వినియోగించుకోవాలి..

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంలో కలెక్టర్ రాజకుమారి.

**నంద్యాల బ్యూరో నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** ప్రజాతేజం నంద్యాల న్యూస్ (నంద్యాల )స్థానిక పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ ముఖ్య అధితులుగ హాజరయ్యారు...అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే వివిధ సంక్షేమ పథకాలను వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని మత్స్యకారులు ఎక్కువగ నిరక్షరాస్యత కలిగి ఉన్నారని వారి పిల్లలను చదివించుకొని అక్షరస్యులుగ తీర్చిదిద్దాలన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగ చేపల వేటలో కాని పెంపకంలో కాని నూతన పద్ధతులు అవాలంభించాలన్నారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు..అనంతరం బెస్త సంఘం రాయలసీమ అధ్యక్షులు గగ్గెర వెంకటరమణయ్య మాట్లాడుతూ నంద్యాల పరిసర ప్రాంతాల్లో కుందూనదిలో పరిశ్రమల్లోని వేస్టేజ్ ని కుందూనదిలో వదలటంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని వీటి వల్ల మూడు నాలుగు నియోజకవర్గల మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతున్నారని అయన కలెక్టర్ గారి దృష్టికి తీసుకొచ్చారు... నంద్యాల జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జిల్లాలో చెరువులు కజ్జకు గురవుతున్నాయని, అలాగే చెరువులో రబ్బరు చెట్లు గడ్డి చెట్లు మొలవటంతో చేపల వేటకు మత్స్యకారులకు ఇబ్బందిగ ఉందని. అలాగే చేపల వేట చేసిన తర్వాత నంద్యాల పట్టణంలో చేపలు రోడ్ల మీద అమ్మాల్సి వస్తుందని కావున మార్కెట్ తో పాటు కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించి మార్కెట్ తో పాటు కోల్డ్ స్టోరేజ్ లు మత్స్యసహకార సంఘాలకు అప్పగించాలని అలాగే చెరువుల్లో పూడికతీత మత్స్య సహకార సంఘాలకు అప్పగించాలని చెరువులు కాజ్జకు గురికాకుండ చెరువు కొలతలు వేసి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని.. చెరువులను కాజ్జా చేస్తన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కి తెలిపారు.. అందుకు స్పందించిన కలెక్టర్ త్వరలో మత్స్య సహకార సంఘాల సమస్యలు పరిష్కారించేదుకు కృషి చేద్దామన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కూరగాయల ప్రసాద్, నంద్యాల జిల్లా ప్రవేట్ విద్య సంస్థల జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర విద్యా మందిర్ కరస్పాండెడ్ వెంకట రాముడు తమడపల్లె వెంకటేశ్వర్లు నంద్యాల బెస్త సంఘం ఉపాధ్యక్షుడు ,శ్రీశైలం ఇంచార్జి ప్రసాద్, శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు వెంకట శివుడు నంద్యాల నియోజకవర్గ సంఘం ఇన్చార్జి శ్రీనివాసులు (బుజ్జి) ఆర్ఎంపి శ్రీనివాసులు జిల్లాలోని వివిధ మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి... కమిషనర్ రమేష్ బాబు,



**ఆత్మకూరు నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని వ్యాపారులు చేసుకుంటున్న ప్రతి ఒక్కరిని ఖాళీ చేయించడం జరుగుతుందని ఆక్రమించిన స్థలాన్ని ఖాళీ చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు, గురువారం పట్టణంలోని పాత బస్టాండు నేతాజీ నగర్ పెద్ద బజారు తదితర ప్రాంతాల్లో మున్సిపల్ స్థలంలో వ్యాపారులు చేసుకుంటున్నా యజమానులకు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ పట్టణంలో చాలామంది వ్యాపారులు వారి అంగళ్ళ ముందు ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకోవడం కొందరు మున్సిపల్ స్థలంలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు,, పట్టణ అభివృద్ధిలో భాగంగా వాటిని ఖాళీ చేయించి వాటి స్థానంలో గదులు నిర్మించి మున్సిపల్ కు ఆదాయాన్ని పెంచడంతోపాటు పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు, నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరు గడువులోగా ఖాళీ చేసి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు, పట్టణ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణాభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రసీదు తీపి ఓ రామకృష్ణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో :- నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్**

గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను మత్స్యకారుల సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా మత్స్యశాఖ జెడి రాఘవరెడ్డి, బేస్త కుల సంఘ సభ్యులు మార్కెట్ ప్రసాద్, గగ్గెర వెంకటరమణయ్య, వైవి వెంకట సుబ్బయ్య, మత్స్యకారుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలోని 124 చెరువులు, ఐదు రిజర్వాయర్లలో చేపలు ఉత్పత్తి చేస్తున్నారని మరింత పెంపుదల మెరుగుపరచేందుకు ఉన్నత ప్రమాణాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసంధానం చేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆరోగ్యాన్ని ప్రసాదించే చేపల వంటకాలు స్వీకరించేలా మత్స్యకార సంఘ నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 45 వేల హెక్టార్లలో 50 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందన్నారు. చేపల ప్రాసెసింగ్ చేసే యూనిట్ల స్థాపనకు కృషి చేయాలన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## చేపల ఉత్పత్తి పెంపుదలకు కృషి చేస్తాం






### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21 . పల్లె వెలుగు న్యూస్** ):జిల్లాలో చేపల ఉత్పత్తికి ఉన్నత ప్రమాణాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసంధానం చేసి మరింత చేపల ఉత్పత్తి పెంపుదలకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా మత్స్యశాఖ జెడి రాఘవరెడ్డి, బేస్త కుల సంఘ సభ్యులు, మత్స్యకారుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారులి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలోని 124 చెరువులు, ఐదు రిజర్వాయర్లలో చేపలు ఉత్పత్తి చేస్తున్నాని మరింత పెంపుదల మెరుగుపరచేందుకు ఉన్నత ప్రమాణాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసంధానం చేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దేశ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మత్స్యశాఖ ప్రాముఖ్యత అధికంగా ఉందని రాష్ట్రంలో మన జిల్లా 12వ స్థానంలో ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఆహారపు అలవాటులలో చికెన్, మటన్ లాంటి అనారోగ్య ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకువచ్చి ఆరోగ్యాన్ని ప్రసాదించే చేపల వంటకాలు స్వీకరించేలా మత్స్యకార సంఘ నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 45 వేల హెక్టార్లలో 50 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందన్నారు. చేపల ప్రాసెసింగ్ చేసే యూనిట్ల స్థాపనకు కృషి చేయాలన్నారు. రకరకాల వంటకాలతో చేపల ఆహార పదార్థాలను సిద్ధం చేసి మార్కెటింగ్ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 71 మత్స్యశాఖ సొసైటీలు ఉన్నాయని ఇందులో తొమ్మిది ఉమెన్ కోఆపరేటివ్ సొసైటీలు కూడా ఉన్నాయని సభ్యులందరికీ చేపల ఉత్పత్తి, వంటకాలపై నైపుణ్యాన్ని ఇంకాస్త మెరుగుపరుచుకొని మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. చేపల ఉత్పత్తి నిల్వలకు అవసరమయ్యే కోల్డ్ స్టోరేజ్ లను నాబార్డ్ సహాయంతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చేపల ఉత్పత్తికి కార్యాచరణ ప్రణాళిక మాత్రమే కాకుండా వాటిని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రతిరోజు కొంతమేర ప్రగతి సాధిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## డోన్ పట్టణం లో ఘనంగా తెలివిజన్ డే వేడుకలు

**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :21** వరల్డ్ టెలివిజన్ డే సందర్భంగా డోన్ పట్టణం లో గురువారం ఉదయం టివి యూనియన్ సభ్యులందరూ కలిసి పాత బస్టాండ్ నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు బైక్ ర్యాలీగా బయలుదేరి, గవర్నమెంట్ హాస్పిటల్ లో వ్యాధిగ్రస్తులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ టీవీ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ అన్వర్ భాష, వైస్ ప్రెసిడెంట్ పి నాగరాజు, సెక్రెటరీ సంగీత శీను, జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున్ రెడ్డి, ట్రెజరర్ కే వరప్రసాద్, నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ టి శ్రీనివాసులు, దలవాయి మల్లీ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టండి

**వచ్చే వారానికి 250 సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో :- నవంబరు 21పల్లె వెలుగు న్యూస్**

పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసి ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి 35 సంవత్సరాల పాటు మన్నికగా ఉండేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఈఈలు నాగరాజు, రఘురామిరెడ్డి, డిఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే నేపథ్యంలో ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి 35 సంవత్సరాల పాటు మన్నికగా వుండి గ్రామస్తులు మెచ్చుకొనే రీతిలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి వచ్చే వారానికి 250 సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లాలో 1023 సీసీ రోడ్ల నిర్మాణాలకు గాను 842 గ్రౌండింగ్ కాగా 132 పూర్తి చేశామని వచ్చే వారానికి ప్రగతి కనపడాలన్నారు. సంక్రాంతి పండుగలోపు సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి కావాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు పనుల్లో వేగం పెంచాలన్నారు. సిమెంట్ రోడ్లకు క్యూరింగ్ చేయడంతో పాటు రోడ్ల చివరన ఎత్తు పల్లాలు లేకుండా గ్రావెల్ తో నింపాలన్నారు. ఇంకా ప్రారంభించని సిమెంట్ రోడ్ల నిర్మాణాలు ఈ వారం గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పాణ్యం, బేతంచెర్ల మండలాలు గ్రౌండింగ్, కంప్లీషన్ లో వెనుకబడి ఉన్నాయన్నారు. చేపట్టిన నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో చక్కగా కనబడుతున్నాయని మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## కుటుంబాలకు భరోసానిచ్చే టిడిపి సభ్యత్వాన్ని చేసుకోండి,

### సభ్యత్వ నమోదు చేయిస్తున్న మాజీ విద్యా కమిటీ చైర్మన్ మద్దిలేటి,



**ఆత్మకూరు నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** తెలుగుదేశం పార్టీ సభ్యులందరికీ కుటుంబాలకు భరోసనిస్తూ అండగా నిలిచేందుకు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లు శ్రీకారం చుట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరివేన గ్రామం టిడిపి యువ నాయకులు మాజీ విద్యా కమిటీ చైర్మన్ మద్దిలేటి అన్నారు, గురువారం మండలంలోని కరివేన గ్రామంలో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా యువ నాయకులు మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అండగా నిలవాలంటే సభ్యత్వం నమోదు చేయించాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు చేయించడం జరుగుతుందన్నారు, తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్క కుటుంబానికి భరోసానివ్వాలన్నదే టిడిపి పార్టీ ద్యేయమని అన్నారు, సభ్యత్వం నమోదు తో బీమా వర్తింపజేసి ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంది అన్నారు, సుపరిపాలన అందిస్తూ పేదల ప్రభుత్వంగా అందరి మన్ననలతో ముందుకు సాగుతున్న టిడిపి పార్టీని బలపరిచేందుకు సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు, టిడిపి పార్టీ కోసం నిరంతరం సైనికుల పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా నిలిచిందుకే సభ్యత్వమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపతయ్య ఆచారి, శ్రీనివాసులు, నరసింహ, హరికృష్ణ,శేషులు,తదితరులు పాల్గొన్నారు,

## వైకాపా నాయకుడు రమణారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** శిరివెళ్ళ మండలం, గుండంపాడు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు సారెడ్డి రమణా రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలియగానే గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి గున్నంపాడు గ్రామానికి చేరుకొని వైకాపా నాయకుడు సారెడ్డి రమణారెడ్డిని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు. అనంతరం మండల వైకాపా నాయకులతో మాట్లాడారు. సిరివెళ్ల మండల వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం.




**నందికొట్కూరు నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణ పోలీస్ స్టేషన్లో గురువారం సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణలో ఎంతో శ్రమించడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్ నందు తమ సిబ్బంది కి వైద్య సేవలు అందించాలన్న తపనతో జిల్లా ఉన్నతాధికారుల సూచనలతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం సందర్శించి హెల్త్ చెకప్ చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ శిబిరం నందు సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డితో పాటు ఎస్సై లక్ష్మీ నరసింహ, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, పలువురు పాత్రికేయులు మరియు ప్రజలు కు బీపీ,షుగర్, గుండె సంబంధిత ఈసీజీ తదితర వైద్య సేవలు వైద్యులు ఇమ్రాన్, వరలక్ష్మి లు అందించారు.ఉచిత వైద్య శిబిరాలు సామాజిక సేవా దృక్పథంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో దోహదపడతాయని ఇలా ప్రతి ఒక్కరూ సేవ చేయాలన్న తపనతో ముందుకు రావాలని సీఐ టి సుబ్రహ్మణ్యం,ప్రవీణ్ కుమార్ రెడ్డిలు కోరారు. కార్యక్రమంలో మెడికవర్ వైద్య సిబ్బంది చరణ్, మరియు పోలీస్ సిబ్బంది.






## నాటు సారా తయారీదారులకు బెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవు.

### ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు.




**నందికొట్కూరు నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** నాటు సార తయారీదారులకు కిరాణా వ్యాపార నిర్వహకులు బెల్లం విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు హెచ్చరించారు. గురువారం పట్టణంలోనే ఎక్సైజ్ కార్యాలయం నందు సీఐ రామాంజనేయులు మరియు ఎస్ఐ జప్రుల ఆధ్వర్యంలో పట్టణంలోని కిరాణ సముదాయ వ్యాపార నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ నిబంధనల మేరకు నాటసార తయారు చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారికి బెల్లం సరఫరా, విక్రయాలు జరపరారదని సిఐ వ్యాపార నిర్వహకులకు సూచించారు. చట్ట ప్రకారం లైసెన్స్ పొందిన వారు మాత్రమే తమ సముదాయాల్లో బెల్లం విక్రయించవచ్చునని, అందులోనూ ప్రజలకు ఐదు కేజీలకు మించి బెల్లము విక్రయించరాదన్నారు. బెల్లం క్రయ విక్రయాల నమోదు ప్రతి 15లోకి ఒకసారి ప్రొహిబిషన్ కార్యాలయం నందు సమర్పించాలని ఆయన కోరారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్లం విక్రయించిన అలాంటి వ్యాపార నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పరిశ్రమల స్థాపన కు అనుమతుల మంజూరు లో జాప్యం చేయకూడదు



### గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ..పరిశ్రమల స్థాపన కు అనుమతుల మంజూరు లో జాప్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్,భూగర్భ జల శాఖ తదితర శాఖలకు సంబంధించి16 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే కి సంబంధించిన ఈ నెల 27 వ తేదీన స్పెషల్ అధికారులకు, మున్సిపల్ కమిషనర్ లకు, ఎంపిడిఓ లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎమ్ ను ఆదేశించారు... 28 వ తేదిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ఈ అంశం పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులకు స్పష్టత ఇవ్వాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎమ్ కి సూచించారు..

కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో నీరు, డ్రైనేజీ, రోడ్ ల ఏర్పాటు కొరకు ఎస్టిమేట్ లను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..

ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (%ూచీణజ%) కు సంబంధించి మై స్టోర్ యాప్ లో వివిధ శాఖలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ మెప్మా ఫిషరీస్ తదితర శాఖలను ఆదేశించారు..మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా మార్కెటింగ్ కల్పించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..

జై రాజ్ ఇస్పాత్ ఫ్యాక్టరీ ద్వారా బ్లాస్టింగ్ చేస్తున్న అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఈ అంశంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజలకు నష్టం కలగకుండా తగిన ప్రికాషన్స్ తీసుకోవాలని కలెక్టర్ అన్న ప్రతి నిధులను ఆదేశించారు ఈ అంశంపై ఆర్డిఓ సంబంధిత శాఖల అధికారులు తగిన పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ కి సంబంధించి బ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..పిఎం విశ్వకర్మ యోజన ద్వారా స్టేజ్ 2 లో 15 వేల 545 దరఖాస్తులను పరిశీలించి, కేవలం 12 వేల 236 దరఖాస్తులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారని, స్టేజ్ 2 లో వెరిఫై చేసిన



ప్రతి ఒక దరఖాస్తును రాష్ట్ర ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ ఇన్చార్జి జి ఎం ను ఆదేశించారు.

పారిశ్రామిక ప్రోత్సాహకాలు రూ.3.48 కోట్లకు ఆమోదం

పారిశ్రామిక ప్రోత్సాహకాలకు సంబంధించిన 39 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.3,48,71,941/-లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

పెట్టుబడి రాయితీ క్రింద 33 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,85,80,357/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 01 క్లెయిమ్స్ కి సంబంధించి రూ.1,50,222/-, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 03 క్లెయిమ్స్ కి సంబంధించి రూ.10,19,167/- లు, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ కింద 02 క్లెయిమ్స్ కి సంబంధించి రూ.51,22,195/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు.

జనరల్ క్రింద 06 , ఎస్సీ క్రింద 31, ఎస్టీ క్రింద 2, మొత్తంగా 39 క్లెయిమ్స్ కు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జిఎం శ్రీనివాసరెడ్డి , ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, కాలుష్య నియంత్రణ అధికారి , మత్స్యశాఖ అధికారి శ్యామల, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దేవస్థాన వైద్యశాల పరిశీలన



**శ్రీశైలం నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్** పరిపాలనాంశాలలో భాగంగా కార్యనిర్వహణాధికారివారు దేవస్థాన వైద్యశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. ఏ సమయములోనైనా అత్యవసర వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానికులకు, యాత్రికులకు అవసరమైన వైద్యసేవలను అందించడం పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలని వైద్యవిభాగాన్ని ఆదేశించారు.

అదేవిధంగా వైద్యశాలకు అవసరమైన ఆధునిక వైద్యపరికరాలు కూడా వెంటనే కొనుగోలు చేయాలని కూడా ఆదేశించారు.ముఖ్యంగా వైద్యం కోసం వచ్చే రోగుల సంఖ్యకనుగుణంగా దేవస్థానం వైద్యశాలలో ఆయా ఔషధాలను అందుబాటులో ఉంచాలని వైద్యవిభాగాన్ని ఆదేశించారు. గుండెజబ్బులు మొదలైనవాటికి సంబంధించిన అత్యవసర ఔషధాలు కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్యశాలకు అవసరమైన ఆయా ఔషధాల జాబితాను సంబంధిత అధికారులకు అందజేస్తుండాలని వైద్యులకు సూచించారు.దేవస్థానం వైద్యశాలను మరింతగా అభివృద్ధి పరిచి, ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి దేవస్థానం వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు మరియు ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## లోన్ యాప్స్ వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 21,పల్లె వెలుగు న్యూస్** .
లోన్ యాప్ అనేది మన రాష్ట్రంలోనే కాదు
అధ్యక్షాఅన్నిరాష్ట్రాలకు ఇదిఒక బిగ్గెస్ట్ క్రైమ్ గామారిందనీ

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అసెంబ్లీలో స్పీకర్ దృష్టికి తెచ్చారు. పేద మధ్యతరగతి వాళ్లు ఫోన్ల ద్వారా లోను తీసుకోవడం జరుగుతుంది ఇప్పటికి సమాజంలో కొన్ని వందల లోన్ యాప్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ఒక మెసేజ్ ద్వారా మనకు ఫోన్ కి లోన్ వస్తుంది అని ఒక లింక్ రావడం జరుగుతున్నదని లోన్ వస్తుంది కదా అనే ఉద్దేశంతో టర్మ్ అండ్ కండిషన్స్ కూడా చదవకుండా లోన్ ఓకే చేసుకోవడం జరుగుతుంది ఎప్పుడైతే మన ఫొటో మన పర్సనల్ డేటా వారికి అందిస్తామో కస్టమర్ కాకుండా మనం విక్టీమ్ గా మారిపోవడం జరుగుతుంది.ఒక గవర్నమెంట్ ఎంప్లాయ్ మన ప్రభుత్వంలో పని చేసే ఎంప్లాయ్ జస్ట్ ట్రై చేద్దాం అని చెప్పి 3 వేల రూపాయలులోన్ తీసుకోవడం జరిగింది ఈ లోన్ ఆరు నెలల లోపు కట్టాలి 2 రెండు రూపాయలు వడ్డీ చెప్పడం జరిగిందనీ,అది3000 కాస్త 30,000 వేల రూపాయలు అయిందని 30,000 కాస్త మూడు లక్షల రూపాయలు కట్టవలసిన పరిస్థితి వచ్చిందనీ ఆమె తెలిపారు.ఇప్పుడు అతను చివరికి ఫోన్ నెంబర్స్ అన్ని మార్చుకొని తిరగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు లోన్ అమౌంట్ కట్టకుండా ఉంటే వాళ్ల కుటుంబ సభ్యుల ఫొటోస్ మార్ఫింగ్ చేసి వాళ్ల కాంటాక్ట్ నంబర్స్ అందరికీ పంపించడం జరుగుతుందని వారందరినీ బెదిరిస్తున్నారనీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియపేర్కొన్నారు.మన రాష్ట్రంలో ఇలా లోన్ యాప్ ల ద్వారా 8 మంది దాకా ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది జరిగిందన్నారు ఎస్ఎంఎస్ ద్వారా కాకుండా ప్లే స్టోర్ లో కూడా బ్యాంకు లైసెన్స్ లేకుండా ఈ యాప్ లను పెట్టడం జరిగిందని దయచేసి వీటిపైన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలను కాపాడాలని అసెంబ్లీలో ఆళ్లగడ్డఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పీకర్ నీ కోరారు, దీనిపై స్పందించిన హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఇటీవల లోని యాప్స్ పెరిగిపోయాయని కరోనా టైం లో ఎక్కువగా వచ్చాయన్నారు వీటి పైన చర్యలు తీసుకొని 199మంది పైగా కేసులు పెట్టడం జరిగిందన్నారు .ముఖ్యంగా చదువుకున్న యువతనే ఇలాంటి యాప్స్ కు అలవాటు పడుతున్నారని హోం మంత్రి అనిత అన్నారు స్పీకర్ రఘురామకృష్ణ రాజు మాట్లాడుతూ ఈ యాప్స్ పైన చర్చ జరగాలని తెలిపారు.

## రాజకీయాలు మానుకొని, పార్టీని రద్దు చేసుకొని, ఇంట్లో కూర్చో జగన్.

### టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ..రాష్ట్రంలో 5 సంవత్సరాల ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన జగన్మోహన్రెడ్డి అధికారాన్ని కోల్పోయిన తర్వాత మతిస్థిమితం కోల్పోయి తెలుగుదేశంపార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై పిచ్చిపిచ్చిమాటలు మాట్లాడుతున్నారనీ, ఇలాంటి వాడుప్రజల మధ్య ఉండటానికి, రాజకీయాలకు పనికిరాడనీ, ఒక పక్క తల్లిని, చెల్లిని ఊరిడిపించి, వారిపై కోర్టులో కేసులు వేసిన జగన్మోహన్రెడ్డి చంద్రబాబునాయుడు ని విమర్శించడం గురిగింజ సామెతను గుర్తుకు తెస్తుందనీ, ఇలాంటి నీవు రాజకీయాలు మానుకొని, పార్టీని రద్దు చేసుకొని ఇంట్లో కూర్చోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు సూచన చేశారు. ఈ రోజు పత్రికల వారితో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గారు తల్లి దండ్రులకు అన్నం పెట్టలేదనీ నీతిభాహ్యంగా మాట్లాడుతున్న జగన్ తన తండ్రి మరణిస్తే శవాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి పదవికోసం సంతకాల సేకరణచేయించి, శవరాజకీయాలు చేసిన నీవా, చంద్రబాబు గురించి మాట్లాడేది అని నిలదీశారు.

గతంలో నీ చరిత్ర ఏమిటో, ప్రస్తుతం నీ స్థితి ఏమిటో ఈ రాష్ట్ర ప్రజలందరికి తెలుసుననీ, నీవు చేసిన ద్రోహం నుండి ఈ రాష్ట్ర ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారనీ, నీలాగా చంద్రబాబు ఏదిపడితే అది మాట్లాడే వ్యక్తి కాదనీ, నైతిక విలువలను పాటించే చంద్రబాబు ఏనాడు ఏ ఒక్కరిని కూడా పల్లెత్తి నీలా అడ్డం దిడ్డంగా మాట్లాడలేదనీన విషయాన్ని గుర్తుంచుకో జగన్. చంద్రబాబు తల్లిదండ్రులను దైవంగా భావించి, వారు చిన్న తనం నుండి వారి పాదాలకు నమస్కరించి బయటకు వెళ్లి తన పనులు చేసుకునే వారనీ, నీలాగా తండ్రిచావున వాడుకోవాలనీ చూడలేదనీ, తల్లిని అవమానించలేదని అన్నారు. వై.యస్.ఆర్.సి.పి. నాయకులకు ఒకటే విజ్ఞప్తిచేస్తున్నా. మీరు జగనన్ను వీలైనంత తొందరలో పిచ్చాసుపత్రిలో చేర్పించండి లేకుంటే మీకే ప్రమాదమనీ తెలుపుతున్నా. జగన్ చేసిన అరాచక పాలనతో విసిగి పోయిన రాష్ట్ర ప్రజలు కనీసం ప్రతిపక్ష స్థానం కూడా ఇవ్వకుండా చేసి, ఈ రాష్ట్రాన్ని వదలివెళ్లేలాచేశారు. 11 సీట్లకు పరిమితం చేశారు అయినా సిగ్గులేకుండా అసెంబ్లీలో ప్రతిపక్షహోదా కావాలనీ కారుకూతలు కూస్తున్నారు. నీకు ఏ మాత్రం ప్రజల పైన గౌరవమున్నా నీకు ఇచ్చిన 11 మంది యం.యల్. ఎలను అసెంబ్లీకి వచ్చేలా చూడు, నీవు వచ్చి ప్రభుత్వంపై ప్రజాసమస్యలపై ఒత్తిడి తీసుకొని వచ్చి వారి మన్ననలు పొందు అంతేగాని చీటికి మాటికి చంద్రబాబు పైనా, లోకేష్ పైనా నోటికి వచ్చినట్లు మాట్లాడితే నిన్ను ప్రజల మధ్యన తిరుగకుండా చేస్తామని హెచ్చరించారు.




## ప్రమాదవశాత్తు నిప్పులవాగులో పడి బాలిక మృతి

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన :



**వెలుగోడు నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** . వెలుగోడు మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామం సమీపంలోని నిప్పుల వాగులో ప్రమాదవశాత్తు జారీ పడి భవ్యశ్రీ 10 సంవత్సరాలు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం వెలుగోడు ఎస్ఐ విష్ణు నారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన రామచంద్రుడు తన కుమార్తెను మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సుంకరి హరినాధ బాబుకి ఇచ్చి పెళ్లి చేసినారని అన్నారు. నోముల పండుగకు వచ్చిన వారందరూ ఈ నెల 18వ తేదీన తాత అయిన రామచంద్రుడు వెంట రాకేష్, భవ్యశ్రీ, (10సం) అన్నా చెల్లెల్లు ఇద్దరు పిల్లలను స్నానానికి నిప్పుల వాగుకు వెళ్లారని తెలిపారు. స్నానం చేసే సమయంలో నీటి ఉధృతికి ఇద్దరు పిల్లలు నీటి లోకి జారుతున్నారని గమనించి రాకేష్ ను కాపాడి, భవ్య శ్రీ కాపాడే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకు పోయిందని తెలిపారు. ప్రమాదం జరిగిన రోజు వాగులో మిస్సింగ్ కేసుగా నమోదు చేశారని అన్నారు. బంధువులు పోలీసులు మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారని అన్నారు. మిస్సింగ్ అయినా భవ్యశ్రీ మృత దేహం నేడు బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల గ్రామం రమణారెడ్డి చేను దగ్గర జమ్ము గడ్డిలో ఉన్నట్టు సమాచారం అందిందని అన్నారు. తమ సిబ్బందితో పాటు స్థానికులు, బంధువులు

కలిసి జాలర్లు వాడే పుట్టిల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారని అన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు హర్షం

### -టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం,న్యూస్ :** కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం లభించింది ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని అనేది కూటమి ప్రభుత్వ నినాదమని సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు రాజధానులని కర్నూలులో కూడా మన రాజధాని అమరావతి అని టీడీపీ ఎన్నికల ప్రచారంలో చెప్పగలిగిందన్నారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని గతంలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు చేసి చూపించారు అని, అలాగే మన రాయలసీమ ఎడారిగా మారిపోతుందనుకున్నపుడు "బచావత్ ట్రిబ్యునల్ ఆర్డర్" ఆధారంగా రాయలసీమకు నీళ్లు తీసుకువెళ్లాలని ఆలోచించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు తెలుగుగంగా,హంద్రీనీవా, నగరి, గాలేరు ప్రాజెక్టులు టీడీపీ హయం లోనే ప్రారంభించారని గుర్తు చేశారు. తాగునీటి సమస్యను నదుల అనుసంధానంతో అధిగమించేందుకు మన సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గట్టి కృషి చేశారన్నారు.అలాగే కియా మోటర్స్ కోసం ఏడాదిలో రిజర్వాయర్ నిర్మించి కియాను రప్పించి దానితో అనంతపురం ముఖచిత్రం మార్చేశారు కొనియాడారు. అలాగే రాయలసీమకు నీళ్లు ఇచ్చి హార్టికల్చర్ ఇస్తే ఆ ప్రాంతానికి మహర్దశ వస్తుందన్నారు.ప్రజాగళంలో చెప్పిన మిషన్ రాయలసీమకు కట్టుబడి ఉన్నామని చెప్పడం చాలా ఆనందకరమని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.



## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** . నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. రహదారుల భద్రత కమిటీ నిర్ణయాల అమలుకు సంబంధించి గురువారం బిర్లా కంపౌండ్, గాయత్రీ ఎస్టేట్, సి.క్యాంప్, నంద్యాల చెక్‌పోస్ట్, వై జంక్షన్, కొండారెడ్డి బురుజు తదితరుల ప్రాంతాల్లో కమిషనర్ రహదారుల భద్రత కమిటీతో పర్యటించారు. రహదారుల భద్రత కమిటీ నగరానికి సంబంధించి 21 నిర్మాణాలు తీసుకున్నదని, వాటి అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్%డ%బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మన్సూర్ బాష, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, డిఈఈ మనోహర్ రెడ్డి, సూపర్వైజర్ అంజద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత రంగాలను పటిష్టం చేయాలి.



## ప్రైమరీ సెక్టార్ల అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్ ప్రాధాన్యతా రంగాల పటిష్టతతోనే... జిల్లా అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడుస్తుందని.. ఆ దిశగా ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ పరిధిలో.. జిల్లాలో రబీ సాగుబడిని పెంచడంతో పాటు అధిక దిగుబడులను సాధించేలా యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రతి రైతు పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ తో పాటు.. ఈ-కేవైసి ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు. ప్రతిఅ రైతు సేవా కేంద్రాల (ఆర్.ఎస్.కె.) ద్వారా.. వ్యవసాయ, ఉద్యాన రంగ సేవలను విస్తృతం చేయాలన్నారు. రబీ సీజన్ కు సరిపడా ఎరువులు, పురుగు మందులు కొరతలేకుండా నిల్వలు ఉంచాలన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి.. సమ్మిళిత సాగుబడులను ప్రోత్సహించాలన్నారు. అలాగే సాయిల్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్స్ (ఎస్.డబ్ల్యు.పి.సి.) నిర్వహణను పెంచాలన్నారు. జిల్లాలోని ఎఫ్.పి.ఓ. లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులు రైతులతో మమేకమై వారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. సాయిల్ టెస్టింగ్, అగ్రి మొబైల్ యాప్స్ అభివృద్ధి చేయడం, మిల్లెట్స్ ఉత్పత్తి, మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన సాగులో... సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించి ఆరోగ్యకరమైన దిగుబడులను పెంపొందించాలన్నారు.

జిల్లాలో అధిక శాతం ఉద్యాన పంటలు సాగులో ఉండడంతో.. సంబంధిత అధికారులు ఆయా పంటలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. భవిష్యత్తులో ఉద్యాన శాఖ జిల్లాకు ప్రాథమిక ఆదాయ వనరుగా అభివృద్ధి చేయాలన్నారు. అరటి, బత్తాయి, మామిడి తోటల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఉద్యాన పంటల సాగుబడిని పెంపొందించేందుకు రైతుల్లో అవగాహనపెంచాయాలన్నారు. ఫారం పాండ్ ఏర్పాటు చేసే ప్రతి పొలంలో.. కొన్ని ఉద్యాన మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి.. ఒక సరికొత్త ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఎపిఎంఐపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సన్న చిన్నకారు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వర్షపాతం సంతృప్తికరంగా నమోదు అయ్యే పరిస్థితులు తక్కువగా ఉండడంతో.. సూక్ష్మ సేద్యం ద్వారా సాగుబడి విస్తీర్ణాన్ని పెంపొందించాలన్నారు. ఆ దిశగా రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. పశువులు, గొర్రెలు, మేకల పెంపకందార్లు.. ఖచ్చితంగా ప్రభుత్వం కల్పిస్తున్న పశుభీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. సంచార పశువైద్య శాలల ద్వారా గ్రామస్థాయిలో.. సేవలను విస్తృతం చేయాలన్నారు. ఎక్కడా కూడా పశుసంపదకు పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా..



ముందస్తు వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు. మార్క్ ఫెడ్ సహకారంతో.. రైతులకు సీజన్ల వారీగా అవసరమైన అన్ని రకాల ఎరువులను, పెస్టిసైడ్స్ ను అన్ని రైతుసేవా కేంద్రాల పరిధిలో అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్లు, మార్కెటింగ్ గిడ్డంగుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా.. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. చర్యలు చేపట్టాక్లన్నారు. జిల్లాలో పట్టుపరిశ్రమను పునరుజ్జీవం కల్పించేలా.. ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారిచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

జిల్లాలో ఔత్సహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్.. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి.. మండల స్థాయిలో స్థితిగతులను ఆయా అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు.ప్రాథమిక రంగాలను పటిష్ట పరచడం కోసం.. క్షేత్ర స్థాయిలో అధికారులు సాంకేతికంగా, శాస్త్రీయంగా నైపుణ్యతతో.. క్రియాశీలంగా బాధ్యతతో పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకట్రామయ్య, ఏపీఎంఐపీ పీడి వెంకటేశ్వర రెడ్డి, డిసిఓ సుభాషిణి, హార్టికల్చర్ డిడి సుభాషిణి, సిరి కల్చర్ ఎడి శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, ఫిషరీస్, మార్కెటింగ్, పరిశ్రమలు వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ...

**జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**జ్యూవెలరీషాపులు, షాపింగ్ మాల్స్, లాడ్జీల యాజమాన్యాలతో సమీక్షా సమావేశం.**

**సైబర్ నేరంకు గురైతే గంట లోపే డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించండి**

**.ప్రపంచంలో డిజిటల్ అరెస్టులు ఎక్కడా లేవు...సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలు ... నమ్మకండి.**

**నేరాల కట్టడికి , నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.**



కర్నూలు పల్లె వెలుగు న్యూస్ .గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలులోని జ్యూవెలరీషాపులు, షాపింగ్ మాల్స్, లాడ్జీల యాజమాన్యాలతో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ సమావేశం నిర్వహించారు.

కర్నూలు పోలీసులు పట్టణంలో ఏవిధంగా పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

పలు సూచనలు, సలహాలు చేశారు.

ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

కర్నూలు జిల్లాలోనే ఇప్పటివరకి 11 కోట్ల వరకు ప్రజలు సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోయారన్నారు.

రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు.

సైబర్ నేరాల బారిన పడి ఎక్కువగా మోసపోతున్నారన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి సమాచారం అందించాలన్నారు.

1930 కి వెంటనే సమాచారం అందిస్తే బాధితులు నష్టపోయిన మొత్తాన్ని సైబర్ నేరగాళ్ల ఖాతాలకు పూర్తిగా వెళ్లకుండా కొంత డబ్బులు అయినా బ్యాంక్ ఖాతాలో ఫ్రీజ్ చేయించి, నష్ట శాతాన్ని బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందన్నారు.

డిజిటల్ అరెస్టులు ఏమీ లేవని, ఎవరైనా తప్పు చేస్తే పోలీసులు నేరుగా వచ్చి అరెస్టు చేస్తారని, అన్ లైన్ లో డిజిటల్ అరెస్టులు అనేవి ఏమీ లేవని నమ్మ వద్దన్నారు. అవి సైబర్ నేరగాళ్ళ మోసాలన్నారు.

ఓటిపిలు, సిమ్ బ్లాక్, ఫ్రెండ్స్, రిక్వెస్ట్ లు, సోషల్ మీడియాలో ఫ్రాడ్స్, కోరియర్ ల పేరుతో, డ్రగ్స్ , గంజాయిల పేరుతో , వాట్సప్ విడియో కాల్స్ స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, గిఫ్ట్ ల పేరుతో ట్యాక్స్ లు కట్టాలని, ఇన్సాస్టా గ్రాం , టెలిగ్రాంలలో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని, డిజిటల్ అరెస్టులతో %ఖు=% ట్రాన్సా క్షన్స్ మోసాలు, అనవసర లింకులు క్లిక్ చేయవద్దని, డ్రగ్స్ కేసులో మీ అబ్బాయి ని కిడ్నాప్ చేస్తున్నామని, లాటరీ తగిలిందని, పలు రకాలుగా అమాయకులైన ప్రజలను, చదువుకున్నవారిని, చదువుకోని వారిని సైబర్ నేర గాళ్ళు సైబర్ నేరాలకు గురిచేస్తున్నారన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు.

సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని నమ్మవద్దని, తెలిసిన బంధువులకు, స్నేహితులకు తెలియజేయాలన్నారు. అవగాహన చేయాలన్నారు.

బాధితులు సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

షాపింగ్ మాల్స్, జ్యూవెలరీ, లాడ్జీల ముందు మన్నిక కలిగిన సిసి కెమెరాలు స్వచ్ఛంధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల కట్టడికి , నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

కర్నూలు పట్టణంలో మరిన్ని సిసి కెమెరాలు అమర్చేందుకు మున్సిపల్ శాఖ సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. జిల్లాకు త్వరలో 100 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయన్నారు. కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తిగా తగ్గుతుందన్నారు.పలు సమస్యల పై ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కి విన్నవించారు. స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, అబ్దుల్ గౌస్, మన్సురుద్దీన్, శివశంకర్ , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, హనుమంతయ్య, జ్యూవెలరీ, షాపింగ్ మాల్స్, లాడ్జీల యాజమాన్యాల వారు పాల్గొన్నారు.



## అసెంబ్లీ మీడియా పాయింట్లో మాట్లాడిన రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సీఎం సంసిద్ధం కృతజ్ఞతలు తెలిపిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**




విజయవాడ చీఫ్ బ్యూరో నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్ కర్నూల్ లో హై కోర్ట్ బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంసిద్ధత వ్యక్తం చేయడం పట్ల రాయలసీమ వాసుల తరుపున మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో చెప్పిన ఒక్క హామీ కూడా నీతి, నిజాయితీ తో ఎప్పుడు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెల్లలోనే సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అప్పటి ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడితే తమ నాయకుడు అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు తీసుకువెళు న్నారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## అనుమతులు లేని క్లినిక్లపై చర్యలు తీసుకోవాలి.

నందికొట్కూరు నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్ నందికొట్కూరు పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు అనుమతులు లేకుండా క్లినిక్ వచ్చే రోగులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్న క్లినిక్ నిర్వాహకులపై జిల్లా వైద్యాధికారి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్ స్వాములు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు ఉన్న క్లినిక్ సముదాయాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్ స్వాముల సందర్శించి పరిశీలించారు. క్లినిక్ వివరాలను అడగగా క్లినిక్ నిర్వాహకులు సరైన సమాధానం చెప్పడం లేదని, కనీస అనుమతులు లేకుండా, రోగులకు సదుపాయాలు లేకుండా అధిక ఫీజులు వసూలు చేయడం ఏమిటని నిర్వాహకులను ఆయన ప్రశ్నించారు. క్లినిక్ నందు వైద్య సేవలు అందించే డాక్టర్లు పనితీరుపై సందేహం కలుగుతుందని అనుమానాలు వ్యక్తం చేశారు. పేరు లేని క్లినిక్ లను నడుపుతూ హాస్పిటల్కు వచ్చే రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీ గురి చేస్తున్నారని అలాంటి వారిపై జిల్లా ఉన్నతాధికారులు విచారించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## హజరత్ హాసన్ వలి మౌలాలి స్వామి ఉరుసు ఉత్సవాలు

పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :21 డోన్ పట్టణం కొండపేట లో హజరత్ హసన్ వలి మౌలాలి స్వాముల ఉరుసు మహోత్సవములు ఈనెల 22వ తేదీ నుండి 24 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ కార్యదర్శి ఎస్. ఏ .చిన్న రహిమాన్ తెలిపారు. ఉరుసు మహోత్సవాలకు భక్తులు, దాతలు సహకారాలను అందించాలని కోరారు.

22వ తేదీన శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్వర్ముతైన దర్గా పిఠాధిపతి అధ్యక్షులు కాజ మాసమ్ వలి హుస్సేన్ చిస్తి ఖలీఫా స్వామి ధర్మపత్ని షేక్ .రహీంబి ఇంటి నుండి గంధం తీసుకొని వస్తారని వివరించారు 23వ తేదీ శనివారం ఉరుసు రోజు అన్నదానము జరుపబడును. 24వ తేదీ ఆదివారం నాడు కిస్తీ జియా రతులు జరుపబడును అదేరోజు మధ్యాహ్నం అన్నదానం జరుపబడును అని ఆయన తెలియజేశారు. ఈనెల 24వ తేదీ ఆదివారం ఏఈ . గోపి గౌడ్ మరియు దర్గా కమిటీ కార్యదర్శి షేక్.అహ్మద్ బాషా మరియు తులసి నాయక్, పద్మనాయక్, ముంతాజ్ నాయక్, వారి ఇంటి నుండి కిస్తీ ప్రసాదములు తీసుకొని వస్తారని తెలిపారు. పై మూడు రోజుల పాటు ఉత్సవాలను గౌరవ



అధ్యక్షులు అయ్యకొండ అక్బర్ హుసేని సాహెబ్ అక్బర్ బాషా సాహెబ్ చిస్తి కలీఫా, సూఫీ పండి త్ సయ్యద్ ఖాజా భాష సాహెబ్ ముబాలిగ్ ఈ ఇస్లాం ఖాదిరి, సూఫీ సయ్యద్ జాకీర్ హుస్సేన్ సాహెబ్ ముబాలిగ్ ఈ ఇస్లాం ఖాద్రి చిస్తి, శ్రీ సూఫీ సయ్యద్ ఇస్మాయిల్ జబి ఉల్ల ఈ ఇస్లాం ఖాద్రి చిస్తి, షేక్. అన్వర్ భాష వోక్స బోర్డుమాజీ డైరెక్టర్ సలింద్ర, నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని ఉరుసుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

## భారతీయ జనతాపార్టీ మండల కార్యకర్తల సమావేశం



పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :21 డోన్ పట్టణ అర్బన్ మండలం కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు సందు రాజశేఖర్ అధ్యక్షతన, డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ అధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్యశాల ఎన్నికల అధికారి బొంకూరి రవికుమార్ పాల్గొన్నారు.

డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ముఖ్య నేతల గురించి , పార్టీ అభివృద్ధి చెందిన విధానం గురించి కూలం కషంగా తెలియజేశారు.

సీనియర్ నాయకులు నటరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, పార్టీలో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులే గొప్ప స్థాయికి వెళ్తారు అని తెలియజేయడం జరిగింది. బొంకూరి రవికుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వ గురువు గా తీర్చిదిద్దాలన్న ఆశయం , పార్టీని ప్రజల్లోకి ఏవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలి అనే కార్యక్రమం పై చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బోయ బాలకృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు బద్రి సుధాకర్, సీనియర్ నాయకులు రాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భరణి రమేష్ , బీజేవైఎం నాయకులు కొట్టె మల్లికార్జున , సోషల్ మీడియా కన్వీనర్ ఆలా శివ ప్రకాష్, క్రియాశీల సభ్యులు సుధాకర్, ఆరబోలు వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కల ను సంరక్షించుకోవడం మన బాధ్యత

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస
నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు గురువారం జన్ జాతీయ గౌరవ్ వర్ష్ నవంబరు 15-24 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కె. ఎల్. ఎన్.రెడ్డి ఎక్స్ డైరెక్టర్ ,కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి ,డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి , సెక్రటరీ జి. విజయ కుమారి , ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి ,ఉపాధ్యాయులు విజయ్ కాంత్ , శ్రావణ కుమారి మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమం గిరిజన స్వాతంత్ర సమరయోధుల గౌరవార్థం ప్రతి సంవత్సరం జరుపుకుంటాం .

బిర్సా ముండా జయంతి దేశవ్యాప్తంగా గిరిజన సంఘాలు దేవుడిగా భావించే బిర్సా ముండా జయంతి నవంబర్ 15వ తేదీ అని, కాబట్టి ఆయన జయంతిని జనజాతీయ గౌరవ్ దివస్ జరుపుతున్నట్లు కేంద్రవిద్యా మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'బిర్సా ముండా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త. దేశంలో ప్రముఖ గిరిజన నాయకుడు. బ్రిటిష్ వలస ప్రభుత్వ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడు. ఆయన గౌరవార్థం, నవంబర్ 15నుండి నవంబరు 24 వరకు రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, దానిలో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని మన కళాశాల ప్రాంగణంలో చేపట్టారు, కె ఎల్ ఎన్ రెడ్డి , చైర్మన్ ప్రొఫెసర్ జి .రామకృష్ణారెడ్డి ,సెక్రటరీ జి. విజయ కుమారి, డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి , ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి మొక్కలు నాటారు.

మొక్కలు నాటడం మాత్రమే కాదు వాడిని సంరక్షించుకోవడం కూడా మన బాధ్యత అని తెలిపారు.మొక్కలు అనేవి మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయి అని విద్యార్థులతో కూడా మొక్కలు నాటించారు, మీరు మొక్కలు నాటడంతోపాటు వాటిని మీరే జాగ్రత్తగా కాపాడుకోవాలి అని డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి తెలిపారు.




## రాత్రి బస కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పట్నూల్ వీధిలో గల రాత్రి బస కేంద్రం (నైట్ షెల్టర్) ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం రాత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కేంద్రంలో కల్పిస్తున్న మౌళిక వసతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పలువురిని పలకరించి ఎక్కడ నుండి వచ్చారు, వసతీ కేంద్రంలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కేంద్రంలో బస చేస్తున్న వారికి అందించే భోజనాన్ని కమిషనర్ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కమిషనర్ మాట్లాడుతూ కేంద్రంలో నాణ్యమైన భోజన వసతి, వైద్య సదుపాయాలు బాగా ఉండేలా చూడాలన్నారు. అలాగే మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మంచాలు, బెడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇక్కడ బస చేస్తున్న వారికి ఎటువంటి జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, మెప్మా సి.ఎం.ఎం. కృష్ణవేణి, హెరీప్ సంస్థ ప్రతినిధి కవిత, తదితరులు ఉన్నారు.



# మిస్సింగ్ కేసు నమోదు



**కొత్తపల్లి: నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** ఓ యువకుడు పనికోసం హైదరాబాదుకు వెల్లి కనపడకుండా, ఇంటికి రాకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.కేశవ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెలితే మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన మురుగేసి రాములమ్మకు ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. అందులో మూడవ కుమారుడు మురుగేసి వెంకటేశ్వర్లు (26). ఇతను 2021 సంవత్సరం జూన్నెలలో ఇంటినుంచి హైదరాబాద్కు జీవనోపాధికోసం వెల్లి ఓ స్వీట్ షాపు నందు పనిచేస్తున్నాడని తెలిపారు. అక్కడినుంచి మూడురోజులు తన కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడినాడని వివరించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఫోన్ చేయలేదని, మూడు సంవత్సరాలు గడుస్తున్న గ్రామానికి రాలేదని, అస్సలు అతని ఆచూకీ లేదని చెప్పారు. కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికిన ఫలితం లేకపోయిందని తెలిపారు. దీంతో అతని తల్లి మురుగేసి రాములమ్మ కొడుకు ఆచూకీ కనుగొనమని పోలీసులకు తెలిపిందని పేర్కొన్నారు. దీంతో ఆమె పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

# రైతులు నీటి పన్ను బకాయిలు చెల్లించాలి

## తహసీల్దార్ ఎస్ రవి



**మంత్రాలయం , న్యూస్** మండల పరిధిలోని గ్రామాల రైతులు బకాయిలు ఉన్న సాగునీటి పన్నులు వెంటనే చెల్లించే విధంగా విఆర్ఓలు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఎస్ రవి ఆదేశించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నీటిపారుదల మరియు మేజర్ ప్రాజెక్టుల కింద సాగుచేయు రైతులు నీటి సాగునీటి సంఘాల ఎన్నికలలో 2022 వరకు ఉన్న బకాయిలు చెల్లించి సాగు నీటి సంఘాల ఎన్నికలలో పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. గ్రామ సభల ద్వారా వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ శాఖ కు వచ్చిన ధరఖాస్తులను తమ పరిధిలో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ గురురాజ రావు సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డి ఆర్ఐ ఆదాం విఆర్ఓ లు భీమనగౌడు భీమయ్య ఆనందం నరసప్ప శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విద్యార్థిపై జరిగిన సామూహిక అత్యాచారంనీ తీవ్రంగా ఖండిస్తున్నాం

**- పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ**



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21 . పల్లె వెలుగు న్యూస్ :**లా విద్యార్థిని పై విశాఖపట్నం నాలుగురు కామాంధులు పైచచ్చికత్వనికి బలైన మరో విద్యార్థి నీ రాష్ట్రములో విపరీతంగా అరాచకలు అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.పసి పిల్లలు నుండి పండు ముసలి వరకు వదలకుండా ఎదో ఒక చోట మానవత విలువ కోల్పోయి దారుణలకు వడికడుతున్నారు,ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చెప్పటాలి నిర్భయ, దిశ, లాంటి చట్టాలను పటిష్టం చేయాలి సమాజంలో సినిమా ప్రభావం ఎక్కువ ఉంటుంది అసభ్యకరమైన సన్నివేశాలు నీలి చిత్రాలు సోషల్ మీడియా నియంత్రణ లేకపోవడం విపరీతంగా మద్యం, మత్తు పదార్థాలను యాదేచ్చగా విక్రయించడం వీటివల్ల మనిషి విచక్షణ కోల్పోయి ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విశాఖపట్నంలో లా విద్యార్థిపై జరిగిన ఘటనలో నిందితులకు కఠినమైన శిక్ష అమలు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

# సీడ్స్ నాణ్యతనను పరిశీలిస్తున్నా మన్నే సుబ్బారెడ్డి



**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :21** విజయవాడ ప్రసాదంపాడులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్ నందు సీడ్స్ డెవలప్మెంట్ సంబంధిత అధికారులు తో సీడ్స్ నాణ్యత ను పరిశీలిస్తూ సంబంధిత సిబ్బందితో చర్చిస్తూన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి.

# మూడేళ్ల సర్క్యులర్‌ను రద్దు చేయాలి

**అనకాపల్లి కలెక్టరేట్, పల్లె వెలుగు న్యూస్** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) పరిధిలోని వెలుగులో పనిచేస్తున్న వీఓఏల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు రూపాదేవి డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం వీఓఏలకు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ తీసుకువచ్చిందని, దీనివల్ల 15 సంవత్సరాలకుపైగా పనిచేస్తున్న వీఓఏల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీఓఏల ఆందోళనలతో గత ప్రభుత్వానికి ఈ సర్క్యులర్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేసిందని చెప్పారు. ఇటీవల రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. ఈ సర్క్యులర్ ఆధారంగా మూడు సంవత్సరాలు పూర్తయిన వీఓఏలను మార్చుకోవచ్చనని ప్రకటన చేశారన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సర్క్యులర్‌ను రద్దు చేసి వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# సీఎం ఫండ్ నుంచి చిన్నారి వైద్యం కోసం పది లక్షలు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 21 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన చీపిరి నరసింహుడు నాగవేణిల కుమార్తె లక్ష్మి ధనషికకు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో

అసెంబ్లీలో ఉన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు చిన్నారి తల్లిదంద్రులు తెలిపారు స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎం దృష్టికి విషయం తెలిపారు,చిన్నారి ధనుషిక వైద్యం కోసం అయ్యే ఖర్చు సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి పాప వైద్యనికి సీఎం ఫండ్ నుండి 10 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చిన్నారి తల్లిదంద్రులు కృతజ్ఞతలు తెలిపారు

# పేదలకు విద్య, వైద్యం ప్రభుత్వం బాధ్యత



**మంచిర్యాల,పల్లె వెలుగు న్యూస్** పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. గురువారం ఐబీ చౌరస్తా సమీపంలో రూ.324 కోట్ల అంచనా వ్యయంతో 650 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మాతా శిశు కేంద్రానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో కలిసి భూమిపూజ, శిలాఫలకం ఆవిష్కరించారు. అనం తరం ఏర్పాటు చేసిన సభలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపడతాయన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం సేవలు స్థానికంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైద్యశాఖలో 7 వేలకుపైగా సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉండేలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ మండలానికి ఒక్కటి చొప్పున గిరిజన ప్రాంతాల్లో రెండేసి అంబులెన్స్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి 30 నుంచి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ చొప్పున రాష్ట్రంలో 74 సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్తర తెలంగాణలో నాలుగు క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనుండగా మంచిర్యాల జిల్లాకు ఒకటి కేటాయిస్తామన్నారు. వస్కులర్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం జిల్లా కేంద్రంలో ఉన్న డయాలసిస్ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు కోరిక మేరకు పడకల సంఖ్యను 10 నుంచి 30కి పెంచుతామని హామీ ఇచ్చారు. జన్నారం పీహెచ్‌సీని 6 నుంచి 30 పడకల సామర్థ్యానికి పెంచుతామన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూరు నియోజకవర్గంలోని అంగ్రాజ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించడంతోపాటు 24 గంటలు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అబద్ధాలు, మోసాలతోనే గడిచిందని, అందుకే ప్రజానీకం ప్రాంతీయ పార్టీకి చమరగీతం పాడారని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. రేవంత్ సర్కారు ఏర్పడగానే ఆరోగ్యశ్రీలో రేట్ల డివిజన్ చేపట్టి పథకం పరిధిని రూ. 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. ఇండ్ల స్థలాలు, ఇళ్లు, ఉద్యోగాలు ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రతిపక్షం ఎందుకు విమర్శిస్తుందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, ప్రజా సంక్షేమం ఎక్కడా కానరాలేదని విమర్శించారు.

ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పది నెలల కాలంలో ప్రభుత్వం ఏం చేసిందని అంటున్నారని అనైతికంగా, అడ్డగోలు విమర్శలు కాకుండా ప్రతిపక్ష హోదా పాటించాలని హితవు పలికారు. మీరు పదేళ్ల కాలంలో చేయలేనివి మేము 6 గ్యారెంటీలు అమలు చేస్తున్నామని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, వంట గ్యాస్‌పై రూ.500 సబ్సిడీ, రూ.10లక్షలతో ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్స్ రేట్లు పదేళ్లలో పెంచలేకపోయారని, తాము పెంచి చూపించామన్నారు. రైతులకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశామని, సన్న బియ్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేశామని, సాంకేతిక ఇబ్బందుల కారణంగా ఎక్కడో ఇద్దరికో, ముగ్గురికో అందలేదని గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. మీరు రూ.లక్ష రుణమాఫీ విడుతల వారీగా చెల్లిస్తే, అవి వడ్డీలకు కూడా సరిపోలేదన్నారు. రాబోయే కాలంలో రైతులు, సింగరేణి కార్మికుల సంక్షేమం చేపడతామన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఈ నెల 19 నుంచి డిసెంబరు 7 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిం చాలన్నారు. మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపునకు గురికాకుండా రూ.262 కోట్లతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటామ న్నారు. రూ. 40 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేస్తామని, జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుతోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు.

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉత్తర తెలంగాణలోనే చరిత్ర సృష్టిస్తుందన్నారు. ఆసుపత్రి ద్వారా దాదాపు 15 లక్షల మందికి మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఆసుపత్రి ఏర్పాటుకు రూ.324 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆ నిధులతో 225 పడకలతో మాతా శిశు , 425 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తెలంగాణ మినిమం వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్‌రాజ్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సులేమాన్, మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్లు రావుల ఉప్పలయ్య, సురిమిల్ల వేణు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# బైకు ను గుద్దిన కారు.. వ్యక్తికి తీవ్ర గాయాలు.

## రోడ్డుపై గాయాలతో పడిన వ్యక్తిని మానవత్వంతో హాస్పిటల్ కి తరలించిన ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ రాజు.



**నందికొట్కూరు /మిడ్తూరు నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్** మిడుతూరు మండలం రోళ్ల పాడు గ్రామ సమీపంలో గురువారం తుఫాన్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన పై స్థానికుల వివరాల మేరకు లక్ష్మపురం గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో తుఫాన్ వెహికల్ వేగంగా ఢీ కొట్టి వెళ్లిపోవడం జరిగినట్లు తెలిపారు. ఆ సమయంలో అటుగా వస్తున్న గాయపడిన వ్యక్తిని గమనించిన బస్సు డ్రైవర్ బస్సు ఆపి గమనించడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ రాజు బస్సు దిగి మానవత్వంతో గాయపడిన వ్యక్తిని అక్కడ ఉన్న ప్రజలతో కలిసి నందికొట్కూరుకు వస్తున్న బొలెరో వాహనంలో డ్రైవర్ను బ్రతిమిలాడి నందికొట్కూరు హాస్పిటల్ కి తరలించారు. అనంతరం ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ రాజు మాట్లాడుతూ తుఫాన్ వాహనం బైక్ ను ఢీ కొట్టి నిర్లక్ష్యంగా మానవత్వం లేకుండా వెళ్లిపోవడం దారుణం అన్నారు. గాయాలతో పడి ఉన్న ఆ వ్యక్తిని సామాజిక బాధ్యత తో బస్సులో నుంచి దిగి పోలీసులకు సమాచారం ఇచ్చి హాస్పిటల్ కి తరలించడం జరిగింది అన్నారు. బైక్ ను ఢీ కొట్టి వ్యక్తికి తీవ్ర గాయాలకు గురిచేసిన తుఫాన్ వెహికల్ ని గుర్తించి అతని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రపంచ టెలివిజన్ దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 21పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పోనపురం కాలనీ ఎం.పి.పి పాఠశాల నందు ప్రపంచ టెలివిజన్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అవసరం అయిన స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ వాటర్ ట్యాంక్, యూనియన్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా డాక్టర్.జి. రవికృష్ణ,ఎం.ఈ.ఓ బ్రహ్మం, రాంప్రసాద్ పాలుగోన్ని కార్యక్రమంని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ కమ్యూనికేషన్ యొక్క కీలక మాధ్యమంగా టెలివిజన్ పాత్రను హైలైట్ చేయడానికి మరియు ప్రపంచ అవగాహన, నిర్ణయం తీసుకోవడం మరియు విద్యపై దాని ప్రభావాన్ని హైలైట్ చేయడానికి ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ఏటా నవంబర్ 21 న జరుపుకుంటారు అన్నారు అలాగే టీవీ ఎంత ముఖ్యమో టీవీని సరిచేయడానికి టెక్నీషియన్ కూడా అంటే ముఖ్యం అన్నారు,ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన నంద్యాల టీవీ టెక్నీషియన్ యూనియన్ సభ్యులును అభినందించారు, మును ముందు యూనియన్ సభ్యులకు తమ ఐఎంఎ

సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు.సుమారు వంద మంది పిల్లలకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ ట్యాంక్ మరియు స్టేషనరీ ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందించారు.ఎం.ఈ.ఓ బ్రహ్మం మాట్లాడు తమ పాఠశాలకు సహాయం అందించిన యూనియన్ సభ్యులను అభినందించారు అలాగే ఎం.ఈ.ఓ రాంప్రసాద్ మాట్లాడుతు పిల్లలకు టీవీ ఎంత ముఖ్యమో విద్య కూడా అంతే ముఖ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయపాల్, జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కార్యదర్శి శివ యాదవ్, కోశాధికారి వీర రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పాలుగోన్నారు.




# బొగ్గు బ్లాకుల వేలం పాటను రద్దు చేయాలి

**మంచిర్యాల పల్లె వెలుగు న్యూస్** కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం పాటను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్ డిమాండ్ చేశారు. వేలం పాటలను రద్దు చేయాలని గురువారం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సంతకాల సేకరణ చేప ట్టారు. ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయాలని చూస్తోందన్నారు. పని చేస్తున్న కార్మికులను బలవంతంగా ఇండ్లకు పంపించే కుట్రలో భాగంగా బొగ్గు బ్లాకులకు వేలం పాటలు నిర్వహిస్తోందన్నారు. వేలం పాటలను రద్దు చేసి బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, మోహన్ పాల్గొన్నారు.

**కాసిపేట,** బొగ్గు బ్లాకుల వేలం పాటలను రద్దు చేయా లని సీపీఎం నాయకులు సోమగూడెం చౌరస్తా వద్ద ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీకి ఆటో యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ బొగ్గు బ్లాకుల వేలం పాటలను నిరసిస్తూ ఈ నెల 18 నుంచి సంతకాల సేకరణ చేపడుతు న్నామని తెలిపారు. సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. దూలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

